నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 26, జనవరి 2025 16 పేజీలు




## ప్రత్యామ్నాయ విద్యుత్ ఫీడర్‌ను ఏర్పాటు చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2వ పేజీలో...






# నేటితో పురపాలక పదవీకాలం ముగింపు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళనున్న మున్సిపాలిటీలు

ఎన్నికల నిర్వహణలో జాప్యం జరిగే అవకాశం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) : గ్రామ పంచాయతీల, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగియగా ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. మండల పరిషత్ అధ్యక్షుల పదవీ కాలము 2024 జులై మూడున, జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం జూలై 4న ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేక అధికారుల పాలన లోకి మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు వెళ్లాయి. నేటికీ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు కొనసాగుతున్నాయి. కుల గణన కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వము జాప్యం చేస్తుంది. ప్రస్తుతం కుల గణన పూర్తయింది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికాగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మునిసిపాలిటీల చైర్ పర్సన్ లు, కౌన్సిలర్స్ పదవీ కాలము నేటితో ముగియనుంది. వారు కూడా ఇక మాజీలు కానున్నారు.

2లో..



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కావాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 25

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఓటర్ల దినోత్సవం" కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అతి విలువైనదని, 18 సంవత్సరములు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఎన్నికల్లో నామినేషన్

2లో...

## రాచకొండ పోలీసుల పహారాలో ప్రధాన రహదారుల దిగ్బంధం

భారీ కేడ్లను ఏర్పాటుచేసి ధర్నాను అడ్డుకున్న పోలీసులు ఉద్రిక్తత



9వ పేజీలో...

# అధికారుల్లో.. టెన్షన్.. టెన్షన్..

- -తెల్లవారే సరికే తేల్చాల్సిందే
- -కొలిక్కి వచ్చిన ఆర్జిల లెక్క
- -తేల్చని లబ్ధిదారుల జాబితాలు
- -మండలంలో ఒక గ్రామంలో పథకాలను ప్రారంభించాలి
- -ఎంపిక చేసిన గ్రామాలకు తరలిన అధికారులు
- -అదే గ్రామాల్లో అధికారుల బస
- -తప్పులు జరిగితే శిక్షలు తప్పవు

భువనగిరి, ప్రభాతవార్త : ఎన్నో ఉద్రిక్తతలు, అక్రోశంల నడుమ కొనసాగిన గ్రామసభల్లో గంపెడాశలతో ఆర్జీలు పెట్టుకున్న లబ్ధిదారుల లెక్కలను శనివారం సాయంత్రం వరకు తేల్చలేకపోయారు. ప్రభుత్వం ఒకవైపు ప్రతిష్టాత్మకంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా ఈ నెల 21 నుంచి శుక్రవారం వరకు గ్రామసభలు నిర్వహించి లబ్దిదారుల నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం ప్రతిస్టత్మకంగా నిర్వహించే రేషన్ కార్డుల జారీ ఇందిర్మ ఇల్ల మంజూరీతో పాటు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ లబ్దిదారులను తెలచకపోయినప్పటికీ మండలంలో ఏదో ఓక గ్రామాన్ని ఎంపిక చేసుకోని ప్రభుత్వం అమలు చేసే నాలుగు లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామలకు వెల్లసిందేన్నంటు మండల ప్రత్యేక అధికారులతో పాటు క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి.

ఆగామేఘాలు మీద ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధి నల్లగొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలోని 73 మండలల పరిధిలో గల సుమారుగా 1740 గ్రామాలలో ఏదో ఒక గ్రామం చొప్పున ఏంపిక చేసి లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశాలు అందడంతో క్షేత్రస్థాయిలోని అధికార యంత్రాంగం ఉట ఉటిన రాత్రి వేలలో సదరు గ్రామాలకు చేరుకున్నారు. శుక్రవారం సాయత్రం వరకు స్వీకరించిన దరఖాస్తుల్లో శనివారం సాయంత్రం అర్హులైన లబ్ధిదారులను తెల్చకపోవడంతో

2లో..



# నేటితో పురపాలక పదవీకాలం ముగింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ క్రమంలో ప్రభుత్వము మున్సిపాలిటీలను సైతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల నిర్వహిస్తారా ప్రత్యేక అధికారుల పాలనలో నడిపిస్తారా అనే విషయమై ప్రభుత్వము స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 పురపాలక సంఘాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు పురపాలక సంఘాలు ఉన్నాయి. 19 మంది చైర్ పర్సన్స్ 19 మంది వైస్ చైర్మన్లు 416 మంది కౌన్సిలర్లు ఉమ్మడి జిల్లాలో ఉన్నారు. వీరంతా మాజీలు కానున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 104 మంది కౌన్సిలర్లు, నల్లగొండ జిల్లాలో 171 మంది కౌన్సిలర్లు, సూర్యాపేట జిల్లాలో 141 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరంతా నేడు పదవీకాలం ముగిస్తుండడంతో మాజీలు కానున్నారు. పదవి కాలము ముగుస్తున్న నేపథ్యంలో చివరి కౌన్సిల్ సమావేశాలు పూర్తి చేశారు. పలుచోట్ల అభివృద్ధిపై కౌన్సిలర్లు ఆందోళనలు చేపట్టిన సంగతి సమస్యలపై అధికారులను నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. నేడు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పురపాలక సంఘాల కార్యాలయాల్లో చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించనున్నారు. పురపాలక సంఘాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టారు. పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. పదవి కాలము ముగుస్తుండడంతో చైర్మన్లు, కౌన్సిలర్లు బిల్లులు వస్తాయా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లుల కోసం సర్పంచులు ఎదురుచూస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు చేసి బిల్లు రాక చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నారు. బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలని సర్పంచులు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు కూడా చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఎప్పుడు వస్తాయో అనే ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగే లోపే బిల్లులు మంజూరు చేస్తే తమ ఇబ్బందులు తొలుగుతాయనిఅంటున్నారు. లేకపోతే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం పురపాలక సంఘాల్లో ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే సంఘాల పరిధిలో సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పాలన నిర్వహిస్తే మరిన్ని సమస్యలు ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సంవత్సర కాలంగా మండల పరిషత్, జిల్లా పరిషత్, పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు 23 జడ్పిటిసిలు 235 మంది ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, 31 జడ్పిటిసిలు, 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 17 జెడ్పిటిసిలు 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహించిన తర్వాతే ప్రభుత్వము మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఈలోపు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించనున్నారు.

# అధికారుల్లో టెన్షన్.. టెన్షన్

**(మొదటి పేజీ తరువాయి..)**

పిడుగు పడ్డట్లు ప్రభుత్వ ఆదేశాలు రావడంతో అధికారుల్లో టెన్షన్ మొదలైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలల పరిధిలో శనివారం రాత్రి ఏంపిక చేసిన గ్రామాలలో బస చేసి మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో లబ్ధిదారుల వడపోత కార్యక్రమంపై కసరత్తు చేశారు. ఇది ఇలా ఉండగా ఈనెల 21 నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2,69,265 ఆర్జీలు అధికారులకు చేరాయి. ఇందులో రైతు భరోసా కింద 6370, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 1,09,222, ఇందిరమ్మ ఇల్లా మంజూరీ పథకంలో 1,08,012, రేషన్ కార్డుల కోసం 1,05,691 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వం అమలు చేసే నాలుగు లబ్ధిపొందడానికి జిల్లా వ్యాప్తంగా 74,614 దరఖాస్తులు వచ్చాయి. అందులో రైతు భరోసా కింద 2698, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 11,515, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం 32,316, రేషన్‌కార్డుల కోసం 28,049 చొప్పున ధరఖాస్తులు అధికారులకు అందాయి. ఇదిలా ఉండగా ... ఇప్పటికే గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు చోటు దక్కలేదని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడానికి వచ్చిన అధికారులపై దుమ్మెత్తి పోయడంతో పాటు శపనార్థాలు పెట్టిన సంఘటనలు లేకపోలేదు. నిలువ నీడ లేకుండా అద్దె భవనాల్లో జీవనం గడుపుతున్న అనేకమంది కుటుంబాలకు ఇండ్ల మంజూరు జాబితాలో చోటు దక్కక పోవడంతో గ్రామసభల్లో రచ్చ రచ్చ చేసి తమ గోడును వెలుబుచ్చారు. శనివారం సాయంత్రానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే నాలుగు స్కీమ్‌ల లబ్ధిదారులను ఎంపిక చేయకుండానే నేడు అర్హులైన లబ్ధిదారులను ఎలా గుర్తించాలో తెలియని గందరగోళ పరిస్థితుల నడుమ క్షేత్రస్థాయి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఖచ్చితంగా నేడు నిర్వహించే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖచ్చితంగా మండలంలోని ఎంపిక చేసుకున్న గ్రామాల్లో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాల ఉత్తర్వులను అందజేయాల్సిందేనని, ఇందులో ఎటువంటి తప్పులు చోటుచేసుకున్నా శిక్షలు తప్పవని హెచ్చరికలు జారీ కావడంతో ఎక్కడ తమ ఉద్యోగాలకు ఎసరు వస్తుందోనని మండల స్థాయి అధికారులు గందరగోళానికి గురవుతున్నారు. నిర్దేశించిన సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు రాత్రి వేళల్లో జాగారాలు ఉండి గుర్తించే జాబితాలు ఎటువైపు దారి తీస్తాయో అంతుచిక్కని సమస్యగా జిల్లాలో మారింది.

# విద్యుత్ ప్రత్యామ్నాయ ఫీడర్‌ను ఏర్పాటు చేయాలి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 25**

శనివారం నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్లో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. వేసవికాలంలో పట్టణంలో విద్యుత్‌కు ఎంతో డిమాండ్ ఉంటుందని, ఇక్కడ ప్రజలు ఏసీలు, ఫ్యాన్లు వంటివి లేకుండా ఉండలేని పరిస్థితిని అందువల్ల వీలైనంత ఎక్కువ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేవలం 100 రోజుల్లో బిటి మార్కెట్ విద్యుత్ సబ్ స్టేషన్ ను పూర్తి చేయడం పట్ల ఆయన విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ఈ సబ్ స్టేషన్ తో పాటు, మునుగోడు రోడ్డు, దేవరకొండ రోడ్డు, పానగల్ సావర్కర్ శివాజీ నగర్ లో విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటు చేస్తే ఇక నల్గొండ పట్టణానికి ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ ను అందించవచ్చని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ ను నీళ్లతో నింపి కాలువల ద్వారా నీరు అందిస్తున్నందున ఆ ప్రాంతంలో విద్యుత్ కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని ,దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం



లేకుండా చూడాలన్నారు. వేసవికాలంలో పట్టణానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఫీడర్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది తమ ప్రభుత్వమే నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా సంవత్సరకాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేయించి తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు చేపట్టడం జరిగిందన్నారు. 11 లక్షల లీటర్ల సామర్థం కలిగిన 11 నీటి ట్యాంకులను నిర్మించడం జరుగుతున్నదని ,వచ్చే ఏప్రిల్ నుండి ప్రతి ఇంటికి ప్రతిరోజు కృష్ణ తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వీటితోపాటు, అదనంగా 109 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులు చేపట్టనున్నామని, ఇందుకు వారం రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. ఆదివారంతో మున్సిపల్ కౌన్సిల్ పదవి కాలం ముగియనున్నప్పటికీ జిల్లా కలెక్టర్, అధికారులు అలాగే ప్రస్తుత కౌన్సిల్ సభ్యులు అందరూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సేవలందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రానున్న వేసవిలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సేవలందించేందుకుగాను బీట్ మార్కెట్లో 33/11 కె వి సబ్స్టేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, అందులో అవసరమైన అన్ని రకాల సామాగ్రిని ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, విద్యుత్ శాఖ సీఈ బాలస్వామి, ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రారంభం నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా పనిచేస్తుందని, మన దేశంలో పూర్తి పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మనదేశం మానవ హక్కుల పరిరక్షణలో, అభివృద్ధిలో చైతన్యమై అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని అన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తులో తాను కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిచేత ఓటు హక్కు కలిగి ఉంటామని, ఓటు హక్కును వినియోగించుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు నేత దామోదర్ సేఫ్‌సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత ప్రకటన

*వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*

భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమాండర్ దామోదర్ అలియాస్ చొక్కారావు బతికే ఉన్నాడని మావోయిస్టు పార్టీ నేత ప్రకటించారు. ఈ మేరకు మవోల సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత శనివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. చత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతి చెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ ఖండించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని స్పష్టం చేసింది. పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మరణించారని వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని వివరించింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ నేత సమత ధ్వజమెత్తారు. జనవరి 16,17 వ తేదీల్లో 8 వేల మంది భద్రతాబలగాలతో 4 గ్రామాలపై దాడులకు పోలీసులు పాల్పడ్డారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేయడాన్ని తప్పు పట్టారు. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది. క్యాడర్ ఆత్మ స్థైర్యం,మనో బలాన్ని దెబ్బ తీసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మావోయిస్టు నక్సల్స్ కోసం పోలీసులు సాగిస్తున్న మారణకాండను తప్పు పట్టారు. దీంతో దామోదర్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

# బిజెపిని చేరిన బిఆర్ఎస్ నేత

*భీమదేవరపల్లి జనవరి 25 ప్రభాతవార్త:*



మండల టిఆర్ఎస్ నేతను బిజెపిలో చేరారు. శనివారం రోజున మండల టిఆర్ఎస్ నేత ఉద్యమకారుడు అయిన సిద్ధ మల్ల రమేష్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కండువా కప్పి ఆహ్వానించారు.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అనునిత్యం ప్రజా సేవలో ఉండి మోడీ ప్రభుత్వానికి ఆకర్షితమై బిజెపి పార్టీలో చేరినందుకు కేంద్రమంత్రి బండి సంజయ్ శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, గండు సారయ్య తదితరులు పాల్గొన్నారు

## రంగశాయిరెడ్డి మృతి విచారకరం

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నిడమనూరు, ప్రభాతవార్త, జనవరి 25 :** నిడమనూరు మండలం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యడవల్లి రంగశాయిరెడ్డి అకాల మరణం చాలా విచారకరమని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల యడవల్లి రంగశాయిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం నిడమనూరు మండలం తుమ్మడం గ్రామాని కి వెళ్లి రంగ శాయి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రంగశాయి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి , ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంక తి సత్యం, కాంగ్రెస్ డెలికేట్ మెంబర్ ముంగి శివ మారయ్య, విక్రమ్ రెడ్డి, నాయకులువల్లభ రెడ్డి, మంజులసీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## 21వ అఖిలభారత పశుగణనను విజయవంతం చేయాలి

పెద్దవూర, జనవరి 25 ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశుగణన మండల వ్యాప్తంగా పశు, రైతులు సహకరించి తమ పశువుల వివరాలను నమోదు చేసు కోవాలని పెద్దవూర మండల పశు వైద్యాధికారి నులక నాగార్జున రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ అనిత, గోపాల మిత్ర గాలి లింగారెడ్డి పాల్గొన్నారు.

## కోణాల శివయ్య మృతి బాధాకరం

నివాళులర్పించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,
మాజీ సీఎల్పీ నేత కుందూరుజానారెడ్డి





**హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:** హాలియా పట్టణానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, అనుమల గ్రామ మాజీ ఉప సర్పంచ్, బీసీ నాయకు లైన కోనాల శివయ్య శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు గతంలో విజయవాడ కనకదుర్గమ్మ టెంపుల్ పాలకమండలి సభ్యులుగా పనిచేశారు. శనివారం సాయంత్రం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కడారి అంజయ్య యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ బాణావత్ బాబురావు నాయక్, టిడిపి సాగర్ నియోజకవర్గ ఇన్చార్జి మువ్వా అరుణ్ కుమార్, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి , నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, మలిరెడ్డి లింగారెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, న్యాయవాది కట్టబోయిన అనిల్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి, చింతల చంద్రరెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు, శ్రీనివాస్, చాపల సైదులు, చల్ల మట్టారెడ్డి, రమణయ్య, ఆంజనేయులు, ఎడవల్లి విజయ్, కిషోర్, గంగుల అంజి, రావుల రాము తదితర అనేక మంది ప్రముఖులు కడసారి వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శివయ్య కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. సాయంత్రం హాలియా స్మశాన వాటికలో వారి అంత్యక్రియలు పూర్తి చేశారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు తత్కాల్ ద్వారా చివరి అవకాశం

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:*

వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్ల కు తత్కాల్ ద్వారా ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని హాలియా ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్ గుండా కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆసక్తి గలవారు ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డు షీట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో సమర్పించాలని, ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో, టీసీ, కులధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫోటో తో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని ఎం ఈ సి, హెచ్ ఈ సి, సిఇసి కోర్సులలో ఇంగ్లీషు, తెలుగు మీడియంలో అవకాశం ఉందని వివరాలకు 9010750686 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి:

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:*



ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని అనుముల మండల తహసిల్దార్ రఘు అన్నారు. శనివారం హాలియాలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా మాట్లాడుతూ 1.01. 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం బిఎల్ఓ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని వినియోగించుకొని ప్రజాస్వామ్య పాలనకు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. అనంతరం డిఎల్ఓ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, పాఠశాలల ఉపాధ్యాయులు, చెన్ను వెంకట్ రెడ్డి కోడుమూరు వెంకటరామిరెడ్డి బి ఎల్ఓలు, గ్రామ ప్రజలు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్లోక పాఠశాల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:*



15వ నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా హాలియాలోనీ శ్రీ శ్లోక స్కూల్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఓటు హక్కు, ఓటు యొక్క ప్రాముఖ్యతను గురించి, నూతనంగా 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుముల మండల తహసిల్దార్ రఘు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఓటు చాలా విలువైనది అని, అలాగే ఓటు హక్కు యొక్క వినియోగం, ప్రాముఖ్యతను గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక స్కూల్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకుడాల ఆంజ నేయులు విద్యార్థులకు ఓటర్స్ డే సందర్భంగా విద్యార్థులచే ఓటు యొక్క ప్రతిజ్ఞను హాలియా పట్టణం మెయిన్ సెంటర్లో చేయించారు. వారు మాట్లాడుతూ ఓటర్స్ డే ఎప్పుడు ప్రారంభించారు, ఎవరు ప్రారంభించారు అనే విషయాన్ని క్లుప్తంగా విద్యార్థులకు తెలియజేశారు. ఓటు అనేది ఎంత విలువైనదో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని వారు కోరారు. హాలియా బొడ్రాయి బజారులో నిర్వహించిన ఓటర్స్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో వారు పాల్గొని ఓటరు యొక్క రిజిస్ట్రేషన్ ఫామ్ ని విద్యార్థులచే నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి సాధనకు డప్పు మోగిద్దాం

*నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి సాధనకై ప్రతి మాదిగ పల్లె నుంచి డప్పు తో మోగించి హైదరాబాదు నడిబొడ్డున దండోరా వేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోష మాదిగలు అన్నారు. శనివారం మండలం లోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుకుల సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆయా గ్రామ కమిటీలను వేశారు. బృందావనపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా కంభంపాటి వెంకన్న, ఉపాధ్యక్షులుగా కంభంపాటి హరినాథ్, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్, కోశాధికారిగా మాతంగి మాధవరావు, వేణుగోపాల పురం గ్రామ శాఖ అధ్యక్షులుగా సంపతి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సంపతి ప్రసాద్, కోశాధికారిగా సంపతి వెంకన్న ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా కోకన్వీనర్ పందిటి నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు కంభంపాటి శ్రీనివాసరావు, కంభంపాటి నాగేశ్వరరావు, సంపతి రవి, లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ జిల్లాస్థాయి క్రీడల్లో అనురాగ్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

**అనంతగిరి జనవరి 25 ప్రభాత వార్త:** ఉమ్మడి నల్గొండ జిల్లా పాలిటెక్నిక్ క్రీడల్లో అనురాగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈనెల 23న నల్లగొండ జిల్లా నందికొండ లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పాలిటెక్నిక్ క్రీడల్లో అనురాగ్ విద్యార్థులు ప్రథమ ధృతీయ స్థానాల్లో విజయాలను సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్స్ టి.సురేష్ కుమార్, జె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్ డబల్ టెన్నిస్ సింగిల్ టెన్నిస్ షటిల్ బ్యాట్మెంటన్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించగా షటిల్ సింగిల్స్ లో ద్వితీయ బహుమతి గెలుపొందారని, అదేవిధంగా లాంగ్ జంప్, హై జంప్, త్రిఫల్ జంప్, త్రోస్ షార్ట్ పుట్ జావెలిన్ లలో ప్రథమ స్థానం, 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందాల్లో ప్రథమ బహుమతి గెలుపొందారని అన్నారు. విజేతలుగా నిలిచిన అనురాగ్ విద్యార్థులు ఫిబ్రవరి 3, 4న నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడల్లో అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి గెలుపు కారణమైన ఫిజికల్ డైరెక్టర్ శ్రీను ధర్మ బిక్షాలను కళాశాల వివిధ విభాగాల ప్రధానో పాధ్యాయులు, అధ్యాపకులు, తదితరులు అభినందించారు.

## ఓటు హక్కు సామాన్యుని వజ్రాయుధం



**మునగాల జనవరి 25 ప్రభాతవార్త** ఓటు హక్కు సామాన్యుని వజ్రాయుధమని తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం లో భాగంగా గ్రామంలో ఓటర్లను చైతన్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ స్వాతంత్రంతో ఓటరు ఎన్నికల్లో పాల్గొనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటు ప్రాధాన్యతను వివరించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. మండల కేంద్రంలోని నాలుగో అంగన్వాడి సెంటర్లో ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగింది. బి ఎల్ వో లు నూతన ఓటర్లు నమోదు పై గ్రామంలో క్షేత్రస్థాయిలో ఓటర్ల లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నయాబు తాసిల్దార్ సత్యనారాయణ బి ఎల్ వో లు జి.సంధ్యారాణి మాణిక్యం అనిత శ్రీను ఎల్లమ్మ మణెమ్మ కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**కోదాడ, జనవరి 25, ప్రభాతవార్త:**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో రంగోలి పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మార్వో ఎండి. వాజిద్ అలీ పాల్గొని మాట్లాడుతూ, 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు యొక్క ప్రాధాన్యత అవగాహన కల్పించే విధంగా రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు, నూతన ఓటర్లకు ఓటర్ కార్డులు పంపిణీ చేశారు. రంగోలి పోటీలు కార్యక్రమంలో పాల్గొన్న విజేతలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ,ఎమ్మార్వో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సిహెచ్. శైలజ, ఆర్ ఐ పి .రాజేష్, సూపర్వైజర్స్ ఎస్ కే రఫీ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, బి ఎల్ ఓ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని సరైన నాయకున్ని పాలకున్ని ఎన్నుకునే విషయంలో ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలన్నారు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి



ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు, ఓటు హక్కును మద్యం,డబ్బు ఇతర ఆకర్షక విషయాలకు లోను కాకుండా నిజాయితీగా ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, రాజనీతి శాస్త్ర విభాగం ఇన్చార్జి జి సైదులు ,అధ్యాపకులు ఎస్. ఎమ్. రఫీ, పి. సైదమ్మ, జి ఎల్ ఎన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు నిర్మలా కుమారి, వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ యాదమ్మ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం

**కోదాడ, జనవరి 25, ప్రభాతవార్త:**



.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా చెక్ పోస్ట్ వారి ఆధ్వర్యంలో బాలాజీ నగర్లో గల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనలు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రోడ్డు ప్రమాదాలు ,నివారణ, రోడ్డు భద్రత పాటించవలసిన నియమాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మద్యపానం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని ఇట్టి నేరాలకు మూడు నెలలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన ,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ అవగాహన సదస్సులో ,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్. రాజ మహమ్మద్, కే.శ్రీనివాస్, షేక్ జిలాని, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ,సంపత్ గౌడ్, పాఠశాల నిర్వాహకులు నాగజ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది , కానిస్టేబుల్స్ ,జానకిరామ్, ఉప్పయ్య, సిబ్బంది నాగేశ్వరరావు, కొండల్, కోటి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## నమ్మకం నాణ్యత తో వ్యాపార అభివృద్ధి ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి

**మునగాల జనవరి 25 ప్రభాతవార్త**

నమ్మకం నాణ్యత తో వ్యాపార అభివృద్ధి జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి అన్నారు. శనివారం మునగాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన కొంపెల్లి సుజాత వీరబాబు మణికంఠ ఏజెన్సీని ఆమె ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం ఏర్పడినప్పుడే వ్యాపార అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మనం అమ్మే ప్రతి వస్తువు నాణ్యత ఉన్నప్పుడు చిరస్థాయిగా వ్యాపారం జరిగేందుకు దోహద పడుతుందన్నారు. మండల కేంద్రంలో ఏజెన్సీ ఏర్పాటు చేసి ఫైనాన్స్ తో వాహనాలు అందించడం అభినందనీయమన్నారు. ఉద్యోగాలకు ఎదురు చూడకుండా ఉపాధి మార్గాలు ఎంచుకోవడం శుభసూచికమన్నారు. వినియోగదారుల మన్ననలు పొందే విధంగా వాహనాల అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



వంగవీటి రామారావు నల్లపాటి శ్రీనివాస్ కొప్పుల జైపాల్ రెడ్డి ఉప్పుల. జానకి రెడ్డి గిరి పనస విజయ్ కొంపల్లి సుజాత వీరబాబు బోస్ సామాజిక కార్యకర్త గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు పై దృష్టి సారించాలి

**మునగాల జనవరి 25 ప్రభాతవార్త**

స్థానిక సంస్థలు ఎన్నికలపై బిఆర్ఎస్ కార్యకర్తలు గెలుపు పై దృష్టిసారించాలని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం.మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ పైనే ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనుకబాటు గురవుతున్నారన్నారు. హామీలు నెరవేర్చకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కంకణ బాధ్యులుగా పని చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బి ఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలను చైతన్య వంతులు చేయాలన్నారు. మండలంలో బి ఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ కందిబండ సత్యనారాయణ కోల .ఉపేందర్ రావు అరుణ ప్రదీప్ వెంకట్ రెడ్డి ఉడుం కృష్ణ ఎల్ పి రామయ్య శ్రీనివాస్ రెడ్డి నాగేశ్వరావు ఆంజనేయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



కోదాడ వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**అనంతగిరి జనవరి 25 ప్రభాత వార్త:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన బోడపూడి లక్ష్మీనారాయణ, చిలకమూడి మల్లేశ్వర రావు లకు శనివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,గోపాల్ రెడ్డి,ముత్తినేని కోటేశ్వర రావు,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు,గుర్రం వెంకట్ రెడ్డి, బోడపూడి సత్యనారాయణ గీత లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త** స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, విజయ నాయక్ మాట్లాడుతూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఒక ఆయుధం లాంటిదని అన్నారు. ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నడిగూడెం, జనవరి 25, ప్రభాతవార్త**

నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులే జిల్లా కలెక్టర్ ,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, డీఈవో, ఎంఈఓ, హెచ్ఎం ,కరస్పాండెంట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయ వృత్తి, బోధనపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన కరస్పాండెంట్ మహేష్ పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య సైదులు హర్ష రాంబాబు రమ్య మల్లికా , రజియా,లక్ష్మీ వైదేహి జ్యోతి నాగమణి త్రివేణి విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన మల్ల గారి, పిట్టల

*బీబీనగర్ జనవరి 25, ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్త, బిజెపి నాయకులు పిట్టల అశోక్ లు శనివారం మాజి ఎమ్మెల్యే పైళ్ల శేకర్ రెడ్డి, జిల్లా అద్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ సొంతగూటికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి యార్కల సుధాకర్ గౌడ్ ,రైతు సమన్వయ సమితి మాజి మండల కన్వినర్ బొక్క జైపాల్ రెడ్డి , ఉద్యమ నాయకులు చెంగల కిషన్ రావు, గాదె నరేందర్ రెడ్డి,ఆకుల ప్రభాకర్,రవిందర్ రెడ్డి,మండల పార్టి అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు ,చింతల సుదర్శన్ రెడ్డి ,రాపర్తి



రామకృష్ణ ,గోలి సంతోశ్ రెడ్డి ,మంచాల రవి కుమార్ సినియర్ నాయకులు లక్ష్మీ నారాయణ రాంపల్లి జంగయ్య మాజి వార్డు సబ్యులు పొట్ట అంజి , మిట్టు, నాగరాజు,పరాంకుశం,కట్ట నరేశ్,శివ,పెరబోయిన నరేశ్ య ాదవ్,శ్రీకాంత్,వంశీ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థుల చే ర్యాలీ, ప్రతిజ్ఞ

*గుండాల, జనవరి 25 ప్రభాతవార్త*

:మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, రెవెన్యూ శాఖ సిబ్బంది మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలు, ఓటర్స్ ,విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు .ఈ సందర్భంగా తాసిల్దార్ జల కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందని, ఓటు వినియోగించడంలో కులమతాలకు ,డబ్బులకు భయభ్రాంతులకు గురికాకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్




నీలిమ ,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ ,ఆర్ఐ అనసూర్య, బి ఎల్ ఓ లు అనిల్ ,రాణి ,కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలి

*రామన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త*



వాహనదారులు రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భువనగిరి జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్ కరస్పాండెంట్ పిజీవి చిట్టిబాబు అధ్వర్యంలో శనివారం జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్, రామన్నపేట మండల విద్యాధికారి జ్యోతి మరియు డిప్యూటీ ఏంఈవో శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని అనంతరం మాట్లాడుతూ నెల రోజులుగా నిర్వహిస్తున్న భద్రత వారోత్స వాలను పురస్కరించుకొని వారు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు, వాహనాలు ఎక్కి దిగేటప్పుడు, రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లేటప్పుడు, సైకిల్ లపై వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులతో పాటు ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. 18 సంవత్స రాలు దాటిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ ఉన్నవారు మాత్రమే డ్రైవింగ్ చేయాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన వారికి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు 18 సంవత్స రాల నుండి లైసెన్స్ లేనివారు మీసేవ సెంటర్లలో స్లాట్ బుక్ చేసుకొని సంబంధిత కార్యాలయాలకు వచ్చి లైసెన్సు లు పొందాలని తెలియజేశారు కార్యక్రమం అనంతరం మాసోత్స వా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి, విద్యార్థులతో కలిసి ర్యాలీగా సుభాష్ సెంటర్ వరకు వెళ్లి మండల కేంద్రంలోని వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా విద్యార్థుల చె నినాదాలు ఇప్పించారు. ర్యాలీలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య మరియు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పిఎన్ జనార్ధన రావు, ఇంచార్జిలు హీన, విజయలక్ష్మి, ఎస్డి ఖదీర్, పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీల రాజ్యాంగ హక్కులపై అవగాహన సదస్సు

*భువనగిరి రూరల్ జనవరి 25 ప్రభాతవార్త*




:యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎ. జయ రాజు ఆధ్వర్యంలో శనివారం సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగాజైలులోని ఖైదీలకు రాజ్యాంగ హక్కులు, న్యాయ సహాయం, అరెస్ట్ కాబడిన వ్యక్తికి గల హక్కుల అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయ సహాయానికై ప్రత్యేక న్యాయవాదులతో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ఆరుగురు న్యాయవాదులతో సేవలు అందిస్తుందని, జిల్లాలోని జె. ఎం. ఎఫ్. సి కోర్టులలో న్యాయ సహాయ న్యాయవాదులు క్రిమినల్ కేసులలో న్యాయ సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఖైదీలు మంచి ప్రవర్తనతో ఉండి నేర ప్రవృత్తి విడనాడే విదంగా మార్పు రావాలని తెలియచేసారు.కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాం సుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, జైలు సూపరింటెండెంట్ నెహ్రు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, న్యాయవాదులు, ఖైదీలు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలే

*భువనగిరి రూరల్ జనవరి 25 ప్రభాతవార్త :*



బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలే, కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాల హాయంలో గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం అమలు చేసి ఇప్పుడు రైతులను ఉసిగొలుపుతూ ఆ రెండు పార్టీలు ధర్నా చేయడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,..మొన్నటి వరకు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉండి ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి గెజిట్ ఇచ్చి ఇక్కడి రైతులను మోసం చేసి ఇప్పుడు రెండు పార్టీల నాయకులు కలిసి ధర్నాలు చేయడం దురదృష్టకరమని అన్నారు.బిజెపి నాయకులరా ధర్నాలు ఇక్కడ కాదు.. ఢిల్లీ లో చేసి త్రిబుల్ ఆర్ భూ బాధితుల అలైన్మెంట్ మార్చి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.కిషన్ రెడ్డి నీకు మోడీ దగ్గర కాదా...ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ఎందుకు మార్పించడం లేదని ఆయన ప్రశ్నించారు.బిజెపి ,బిఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలే అని బాధిత రైతులపై కపట ప్రేమ చూపించి 2023 ఆగస్టు నెలలోనే త్రీడీ గెజిట్ పూర్త చేశారని, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఊర్ రెహమాన్ ఆవేశ్ చిస్తి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు ,యూత్ విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మత్స్య గిరి నరసింహస్వామి దర్శించుకున్న డాక్టర్ సంతోష్ కుమార్ పాండే

*వలిగొండ జనవరి 25 ప్రభాతవార్త :*

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం అడిషనల్ డైరెక్టర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీస్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఐ టీ డాక్టర్ సంతోష్ కుమార్ పాండే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి మెమెంటో, క్యాలెండర్ ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాన అధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు గుండు జగన్మోహన్ రెడ్డి, ఈతాప రాములు, గజ్జల అమరేందర్, మేకల ప్రభాకర్, అంబాల ఉషయ్య, కొమీరే బాలేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*రామన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త*

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 డివిజన్ నూతన కమిటీని శనివారం స్థానిక మల్లికార్జున గార్డెన్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. యాదగిరి , ఎస్ అమర్నాథ లో పాల్గొని కమిటీని ఎన్నుకున్నారు.నూతన సబ్ డివిజన్ అధ్యక్షునిగా నల్ల రాములును ఎన్నుకోగా అలాగే వలిగొండ సెక్షన్ అధ్యక్షుడిగా గాజుల మహేష్ రామన్నపేట సెక్షన్ అధ్యక్షుడిగా ఎస్కె చాంద్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చౌటుప్పల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆల రమేష్ గంగుల సోమేశ్వర్ రెడ్డి లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కోడూరు మహేష్ గౌడ్ మేకల సురేష్ ఎన్ యాదయ్య కే సత్తిరెడ్డి వేణు అర్షద్ బెగ్ లు పాల్గొన్నారు

# అంజయ్య కుటుంబానికి కౌండిన్య నార్త్ అమెరికా చేయూత

*ఆత్మకూరు(ఎం) జనవరి 25 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన రాగిర్ అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల జీవన ఉపాధి కల్పించడం కోసం రూ.20 వేల రూపాయల నిత్యవసర కిరాణ వస్తువులను కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు శనివారం అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి నాతి గణేష్ మాట్లాడుతూ అంజయ్య మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్ని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్ తెలియజేయడంతో వారి కుటుంబానికి సహాయం అందజేశామన్నారు.గీత కార్మికుల గ్రూప్ ఇన్సూ రెన్స్ లకు,పేద గౌడ విద్యార్థుల విద్యా బోధనకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తామని తెలియజేశారు.గౌడ సంఘం ఆధ్వర్యంలో నాతి గణేష్,బొలగాని జయరాములు లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కల్లుగుత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చెరుకు మల్లేష్ గౌడ్,మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ,సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్,జిల్లా నాయకురాలు బీసు ధనలక్ష్మి,ఉపాధ్యక్షులు నాతి రాజు,కార్యదర్శి కోశాధికారి రంగ స్వామి,డైరెక్టర్లు నాతి బాలరాజు, బూడిది రాజు,రాగతి స్వామి ఎస్ వి ఎం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య,ఉపాధ్యాయులు యాసీన్,సుధాకర్,లలిత, మహేశ్వరి,సంతోష తదితరులు పాల్గొన్నారు.



# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

**మునుగోడు జనవరి 25 ప్రభాతవార్త** మునుగోడు మండలంలోని ఉన్నత పాఠశాల కొంపెల్లి, పలివెల పాఠశాలను ఖమ్మం వరంగల్ నల్లగొండ ఉపాధ్యయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శనివారం సందర్శించి కొంపల్లి పాఠశాలలో స్కూల్ అసెంబ్లీకి హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల వాతావరణం పరిశీలించారు. ఎమ్మెల్సీ నియోజకవర్గ నిధుల నుండి 23 లక్షలతో తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆగది త్వరలోనే ప్రారంభోత్సవం చేసి విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా చూస్తామని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని అన్ని రంగాల్లో ఎదగాలని భవిష్యత్తులో మంచి స్థితిలోకి రావాలంటే సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ బిల్లులు వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని, పెండింగ్ డి.ఎ ల కూడా వెంటనే మంజూరు చేయాలని, సి.పి.ఎస్ ను రద్దు చేసి ఓ.పి.ఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా రెండవసారి కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని మొదటిసారి లాగానే రెండవసారి కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపిస్తే ఉపాధ్యాయ రంగానికి ఉపయోగపడతానని అన్నారు. ఎలాంటి వ్యాపకాలు లేకుండా ఉపాధ్యాయుల కోసమే పని చేస్తున్నానని అందుకే నన్ను గెలిపించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాల పలివెల ను కూడా వారు సందర్శించి ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోని మంచిగా బోధించే ఉపాధ్యాయులు ఉంటారని నేను కూడా ఆ విధంగానే చదువుకొని మీ



ముందు ఉన్నానని పదవ తరగతి విద్యార్థులు మంచిగా చదువుకొని పలివెల పేరు నిలబెట్టాలని వారు కోరారు. ఉన్నత పాఠశాల మునుగోడు కూడా సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది. శాసనమండలిలో విద్యారంగంపై నేను ప్రస్తావించిన అంశాలను ఒక పుస్తకా రూపంలో కూడా ఉంచడం జరిగిందని, ఆ పుస్తకాన్ని అందరూ చదవాలని వారు పాధ్యాయులు కోరారు. నేను ఐదు సంవత్సరాల కాలం నుండి ఉపాధ్యాయుల పక్షంగానే ఉన్నానని నికరంగా నిజాయితీగా ఉపాధ్యాయ సమస్యల కొరకు శాసనమండలిలో బయట మద్దతుగా ఉంటున్నానని అందుకే మరోసారి నా అభ్యర్థిత్వాన్ని గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు.ఆయన వెంట జిల్లా కార్యదర్శి గేర నరసింహ మునుగోడు మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి రాములు, పెరిక నరసింహ ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే ప్రతి జర్నలిస్ట్ కు అండగా ఉంటుంది

### ..టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మీకాంత్



**మునుగోడు జనవరి 25 ప్రభాతవార్త** ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మీ కాంత్ అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మునుగోడు మండల కేంద్రంలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న చండూరు మండల నమస్తే తెలంగాణ విలేకరి వరికుప్పల సురేష్ ను టీయూ డబ్ల్యూజే 143 జిల్లా కమిటీ సూచన మేరకు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని లక్ష్మీకాంత్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పండ్లు,బ్రెడ్ ప్యాకెట్ ను సురేష్ కు అందజేసి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి జర్నలిస్టు కు సంఘం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 సంఘం మండల నాయకులు కోడి రాములు, మేడి అశోక్,దుబ్బ అనిల్, జిట్టగోని వెంకటేష్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**కట్టంగూర్, జనవరి 25, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి 1,78, 950 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంల చిత్రపటానికి కట్టంగూర్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండారు ఆనంద్ గారి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కాపుగంటి నరేష్, నర్సింగ్ సైదులు, దండెంపల్లి వెంకన్న గౌడ్, నక్కల వేణు, ఇప్పలపల్లి రవి, కడారి బన్నీ, పోగుల రాజు, వేణు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న తాటికోల్ మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మీ

*దేవరకొండ, జనవరి 25, ప్రభాతవార్త:*




రాయల్ అకాడమీ ఆధ్వర్యంలో బ్రాంప్టన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కెనడా వారు ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ దేవరకొండకు చెందిన మాజీ రాష్ట్ర మహిళా సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, తాటికోల్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మికి దక్కింది. శనివారం బెంగళూరులో నిర్వ హించిన కార్యక్రమంలో బ్రాంప్టన్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ కెనడా వారు ధనలక్ష్మికి డాక్టరేట్ అందించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి డాక్టరేట్ అందజేసిన వారికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి మహాయజ్ఞం

*కట్టంగూర్,జనవరి 25, ప్రభాతవార్త*

లోక కల్యాణార్థం స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో చేపట్టిన తృతీయ వార్షిక ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా పుష్య మాసం శేట్ తిలా ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్వామి వారి ఏకాదశి మహా యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో దీపారాధన చేయడంతోపాటు అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ పూజారి శ్రీరాముడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని వేదమంత్రో చరణల మధ్య వైభవంగా జరిపించారు. ఈసందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారు లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ మూర్తులు శివలింగాలకు ప్రత్యేక పూజలు చేసి పంచామృత అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి మహా హోమాన్ని శాస్త్రక్తంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఏకాదశి వ్రత పూజా కార్యక్రమం అత్యంత ముక్తి ప్రదాయకమైనదని, అందువల్లే గత రెండేళ్లుగా ఆలయంలో ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఏకాదశులు మరింత ఫలితాన్ని ఇస్తుందని చెప్పారు. ప్రతి ఏకాదశి నిర్వహించే హోమల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముక్తి పొందాలని ఆకాంక్షించారు. భీష్మ ఏకాదశి అయినందున శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 4 రథసప్తమి పర్వదినం నుండి ఫిబ్రవరి 8 భీష్మ ఏకాదశి పర్వదినం వరకు కళ్యాణోత్సవ పూజా కార్యక్రమాలను హోమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈపూజా కార్యక్రమాల్లో వీపూరి రవీందర్ రమ్య, మీలా వేణుమాధవ్ పావని దంపతులతోపాటు సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్ గుప్త, ఇల్లందుల మణెమ్మ, సంధ్యమ్మ, కడవేరు కృష్ణవేణి, కోమటి సుశీల, మూడుదుడ్ల అండాలు, మద్దెల పద్మ, గుండు రూప,ఆకవరపు వసంత, చంద్రకళ, కాపుగంటి రాజ్యం, ఇల్లెందుల స్వరాజ్యం పాల్గొన్నారు.




## మొదటినెల వేతనంతో విద్యార్థులకు బూట్లు పంపిణి

*నాంపల్లి,జనవరి25,ప్రభాతవార్త:*



నూతనంగా నియామకం కాబడిన మండల ప్రాథమిక పాఠశాల కేతేపల్లి ఉపాద్యాయుడు గాదపాక యాదాద్రి తన మొదటినెల వేతనంతో శనివారం విద్యార్థ లకు బూట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మల్లిఖార్జునరావు,టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ,సీనియర్ నాయకులు నక్క యుగందర్ ,కేతేపల్లి మాజి సర్పంచ్ కోరె యాదయ్య,విద్యాకమిటీ మాజి చైర్మన్ ఎడ్ల కృష్ణయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈవో మల్లిఖార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాల వల్ల పాఠశాల అభివృద్ధి జరుగుతుందని,గాదపాక వేలాద్రిని ప్రశంసించారు.

## ఆర్థిక సహాయం అందజేత

### మనబడి మన చేత కార్యక్రమ నిర్వాహకులు

**చండూరు ప్రభాతవార్త.** చండూరు హైస్కూల్లో తాత్కాలిక స్వీపర్ గా పనిచేసి ఇటీవల మరణించిన తమ్ముడ బోయిన మారయ్య కుటుంబా నికి శనివారం చండూరు హై స్కూల్ మనబడి మన చేయూత కార్యక్రమ నిర్వాహ కులు ఆర్థిక సహకారం అందించారు. హైస్కూల్లో గతంలో పని చేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు నుండి జమ చేసిన 38350 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. పేద కుటుంబానికి చెందిన మారయ్యకు సహకరించడం తృప్తిగా ఉందని, మన బడి మన చేయూత కార్యక్రమ పూర్వ విద్యార్థులకు, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గంట వెంకటేశ్వర్లు, కళ్యాం వెంకటరెడ్డి, బొమ్మరబోయిన సైదులు, ఎస్కే మజీద్,బావుండ్ల వీరేశం, రాపోలు యాదగిరి, కే. కరుణాకర్ రెడ్డి, మద్దోజు సుధీర్ బాబు, కె. సతీష్, ఎ.రాజు, కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పడమటి తాళ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్లు, ప్లేట్లు పంపిణీ చేసిన ఎంఈఓ

*చండూర్ రూరల్...జనవరి 25 ప్రభాతవార్త*



మండలంలో గల పడమటి తాళ్ల గ్రామంలో నీ ప్రాథమిక పాఠశాల విద్యార్థ లకు శనివారం కస్తాల గ్రామనికి చెందిన బండి సైదులు విద్యార్థ లకు బూట్లు పంపిణీ చేసినాడు. అదేవిధంగా జట్టగోని. నాగరాజు తన తండ్రి జిట్టగోని. బజార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్స్ మండల విద్యాది కారి. ఉట్కూరి సుధాకర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే మంచిగా కష్టపడి చదివే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల. ధనయ్య , ఉపాధ్యాయుడు పి. బాలకృష్ణ. గ్రామ పెద్దలు జక్కర్తి.పెద్ద. లక్షుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు చైతన్యమే ప్రజా స్వామ్యానికి జీవం

డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు

**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 25** పద్దెమినిది సంవత్సరాలు నిండిన ప్రతి యుతీయువకుడు ఓటరుగా తన పేరును నమోదు చేసుకోవాలని,ఓటరుగా ప్రజలకు సేవచేసే నాయకులు పార్టీలు మాత్రమే గెలిచేలా యువత తమ చైతన్యాన్ని ఎన్నికల్లో ప్రదర్శించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. కళాశాల ప్రాంగణంలో రాజనీతిశాస్త్ర విభాగం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా.బెల్లి యాదయ్య మాట్లారు. భారత ఎన్నికల కమీషన్ వయోజను లందరికీ ఓటు హక్కు కల్పించినప్పటిప్పటికినీ,ఇంకా అందరూ పోలింగ్ రోజున తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలేదని, చట్టసభలకు పోలైన ఓట్లలో మెజారిటీ వచ్చిన వాళ్లే వెళ్తున్నప్పటికీ, అందరికి అందరూ పోలింగ్ లో పాల్గొంటే గెలుపు ఓటములు తారుమారు అవుతాయని, ప్రజల తలరాతను మార్చేది రాజకీయనాయకులైతే, నాయకుల తలరాతను మార్చేది ఓటర్లేనని గుర్తించి ఓటు విలువను పౌరసమాజంలో చర్చ కు పెట్టి ఓటు గౌరవాన్ని నిలబెట్టేవిధంగా విద్యార్థులు నడచుకోవాలని ప్రధానాచార్యులు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగు,చరిత్ర అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హరిత మాట్లాడుతూ ఓటర్లు




సంతలో సరుకుల్లా అమ్ముడవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఓటు ద్వారా నే పౌరులు మన రాజ్యాంగ ప్రతిష్ఠనూ ప్రజాసామ్య ప్రతిష్ఠనూ కాపాడేవీలుందని, ఈ దిశగా విద్యార్థులు సమాజంలో చదువరులుగా చైతన్య పూరితం గా వ్యవహ రించాలనన్నారు. కార్యక్రమానికి రాజనీతిశాస్త్ర అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, శ్రీనివాసాచారి, శంకర్,శ్రీనివాస్,ఉపేందర్,శివశంకర్, నర్సింహాచారి కార్యాలయ సిబ్బంది వెంకన్న,సయ్యద్, సుదర్శన్,కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఓటరు ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది.

## ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

*చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ యూత్ ఎంపవర్మెంట్ అండ్ ట్రైనింగ్స్ లయన్ మదన్ మోహన్ రేపాల తన సొంత డబ్బులు రూ. 10వేలతో కొనుగోలు చేసిన క్రీడా సామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా సామాగ్రిని ఉపయోగించుకొని శారీరకంగా, మానసికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. పాఠశాల హెచ్ఎం శంభయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఆమంచి రాజలింగం ఎంజేఎఫ్, చిలుకూరి జోన్ చైర్ పర్సన్ లయన్ రామకృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ జీఎల్టీ లయన్ కోడె సతీష్ కుమార్, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ అశోక్ రెడ్డి గట్టుపల్లి, చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్, ప్రధానకార్యదర్శి రేగులగడ్డ నర్సింహా గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, సహాయకార్యదర్శి పంతంగి కరుణాకర్ గౌడ్, లయన్ పొన్నం లక్ష్మయ్య గౌడ్, లయన్ కంభంపాటి సతీష్, లయన్ మునుగోటి స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ నక్క స్వప్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లిలో కొత్త రాతియుగం నాటి గొడ్డలి లభ్యం

*చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :*

కొత్త రాతియుగం నాటి మానవుడు వినియోగించిన గొడ్డలి లభ్యమైందని ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి శనివారం ప్రకటించారు. వివరాలు.. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని నాగులమ్మ కుంటలో నాగదేవతల విగ్రహాల పరిసరాల్లో కొత్త రాతి యుగంలో రాతితో తయారు చేసుకున్న సాన పట్టిన చేతి గొడ్డలి కనుగొన్నారు. పురాతన వారసత్వ సంపదను గుర్తించి, కాపాడాలని గ్రామస్తులకు అవగాహన కల్పించే ప్రిజర్వ్ హెరిటెజ్ ఫర్ పోస్టరిటీ కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామశివారులోని నాగుల కట్ట వద్ద శనివారం



ఆయన చేపట్టిన పరిశోధనలో క్రీస్తుపూర్వం నాలుగు వేల ఏళ్ల నాటి కొత్త రాతి యుగపు సానబట్టిన నల్లరాతి గొడ్డలిని గుర్తించారు. ఆ గొడ్డలి 15 సెం.మీ పొడవుతో 6 సెం.మీ వెడల్పుతో, 2 సెం.మీ మందంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్తరాతి యుగపు నాటి ఆనవాళ్ళు బయటపడటం ఇటీవల కాలంలో ఇదే మొదటిదని ఆయన తెలిపారు. ఈ గొడ్డలి లభ్యమయిన ప్రాంతాల్లో నాగులమ్మ కుంటపైన క్రీ.శ. 13వ శతాబ్ధం నాటి కాకతీయు కాలంలోని నాగదేవతల చారిత్రక శిల్పాలున్నాయని వాటిని గ్రామస్తులు సంరక్షించుకోవాలని ఆయన సూచించారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో

**చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు నిర్వహించిన బేటీ బచావోబేటీ పడావో కార్యక్రమానికి ఏసీడీపీవో వెంకటమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లలపై వివక్ష చూపకూడదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో గణనీయ ప్రగతి సాధిస్తున్నారని తెలిపారు. వారి హక్కుల రక్షణ సమష్టి బాధ్యతగా గుర్తించాలన్నారు. అంతకుముందు లింగ వివక్ష, బాల్య వివాహాలు, రక్తహీనత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం వెంకట్ రెడ్డి, అండమ్మ, ఆశ్రిత, ఎన్జీవోస్ సంస్థ కోఆర్డినేటర్ శోభ, అంగన్వాడీ టీచర్లు లక్ష్మమ్మ, జంగమ్మ, ఇందిరమ్మ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు భారతీయులకు రాజ్యాంగం కల్పించిన హక్కు

*నార్కట్పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*



ప్రతి భారతీయ పౌరునికి ప్రజలకు హితం చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు గాను రాజ్యాంగం కల్పించిన హక్కు " ఓటు" అని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకుని ప్రజాహితమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ముందుకు రావాలని నార్కట్పల్లి మండల తహశిల్దార్ ఎల్.వెంకటేశ్వర్ రావు అన్నారు.శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది, కార్యాలయానికి వచ్చిన ఓటర్లతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎస్సై డి.క్రాంతి కుమార్, నాయబ్ తహశిల్దార్ రామకృష్ణ, ఏఎస్సై నర్సిరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.వి.తరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## పద్మకు ఉత్తమ బీఎల్వో అవార్డు

*చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :*



నకిరేకల్ నియోజకవర్గ స్థాయి ఉత్తమ బీఎల్వోగా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన 75వ పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్వో) గా విధులు నిర్వహిస్తున్న పైళ్ల పద్మను అధికారులు ఎంపిక చేశారు. శనివారం నల్లగొండలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆమెకు ఉత్తమ బీఎల్వో అవార్డుతో పాటు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎల్వోగా ఉత్తమ సేవలను అందించినందుకు గాను నియోజకవర్గ స్థాయి ఉత్తమ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. మండలంలోని బీఎల్వోలు ఆమెకు అభినందనలు తెలిపారు.

## పాల్వాయి జితేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 25*



నల్లగొండ జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో రిటైర్డ్ జడ్జి గుంటోజు గోవర్ధన చారి స్వామి వారిని దర్శించుకొని, అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు విరాళం అందించి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. రానున్న రోజుల్లో దేవాలయంలో స్వామివారికి నిత్య పూజలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మైల సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ తాటి చంద్రమోళి, ఉప్పల రవీందర్, కుర్ర సత్తయ్య, సిలివేరు నరసింహ, మోర రాములయ్య, నరసింహ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.






# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం


రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి

ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం చదవాలి.

నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్





*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 25*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 26 గణతంత్ర దినోత్సవ రోజు నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో హైదరా బాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకాల అమలుకై గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారం భించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల అమలులో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు... ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,గృహ నిర్మాణ పిడి రాజకుమార్ ,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి

కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 25** శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. డాక్టర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని , ప్రత్యేకించి దేవరకొండ ,నాగార్జునసాగర్,మునుగోడు తదితర ఆస్పత్రులతో పాటు, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే ఎక్కడైనా ఖాళీలు ఉంటే అవసరమైతే కాంటాక్ట్ పద్ధతిన భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. వివిధ కారణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగులను ప్రభుత్వ వైద్యులు మాత్రమే కాపాడగలరని అన్నారు. జిల్లాలోని వైద్యులు ఉత్తమమైన సేవలను అందించి ప్రజలకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి,, తదితరులు హాజరయ్యారు



# భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 25** ఆదివారం నిర్వహించనున్న 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు .గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా అతిథులకు, ప్రజలకు టెంట్లు, కుర్చీలు, తాగునీటి సదుపాయం అన్ని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలు సాధించిన అభివృద్ధిని ప్రదర్శించే విధంగా శకటాలు ప్రదర్శించాలని చెప్పారు. అంతేకాక ఆయా శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహుకరణకు జాబితాలను సిద్ధం చేయాలని చెప్పారు. 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం జిల్లాలో సాధించిన అభివృద్ధి, రానున్న సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇవ్వనున్నారు. ఆ తర్వాత ఉదయం 9:30 గంటలకు పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఉదయం 9.50 నిమిషాలకు ఆయా ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ ఉంటుంది. అనంతరం ఉదయం 10 గంటలకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు పశంసా పత్రాల పంపిణీ ఉంటుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీ ఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*కట్టంగూర్, జనవరి 25, ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు సందర్భంగా కట్టంగూరు మండల కేంద్రంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు సిపిఎం మండల కమిటీ సభ్యులు జాల రమేష్, కట్ట బక్కయ్య, పందుల లింగయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, చిలుకూరు సైదులు, ఉట్కూరు శ్రీను, అవిరెండి వెంకన్న, రౌతు శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*కొండమల్లేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :*

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణంలో శనివారం బిల్ కలెక్టర్ యజ్ఞ నారాయణ ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు నవ భారతాన్ని నిర్మిస్తుందని భారతదేశం పురోగతి, అభివృద్ధి ఓటర్ల ఓటు ద్వారా మాత్రమే నిర్ణయించడం జరుగుతుందన్నారు. జాతీయ ఓటరు దినోత్సవానికి దాని స్వంత ప్రత్యేక కారణం ఉందన్నారు. భారతదేశంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని తెలిపారు. యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు అందుగుల ప్రవీణ్, పొట్ట లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది కోట్ల సతీష్ పటేల్, రేణుక, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# వేణుగోపాలస్వామి ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుందాం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్ జనవరి 25, ప్రభాతవార్త:*

అక్కన్న మాదన్నల కాలంలో నిర్మించిన అతి పురాతన ఆలయమైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుందామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మహదేవపురం గ్రామంలో గల రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా కవాడపు శివారెడ్డి, ధర్మకర్తలుగా దండెం ప్రభాకర్, కందాడి రవణమ్మ, దండెం రవీందర్, టీజీ జస్వంత్ సింగ్, గాండ్ల నాగేష్, మునిగళ్ళ కొండల్, కోఆప్షన్ సభ్యులు శ్రీమన్నారాయణ లచే ఈవో రుద్ర వెంకటేశం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి కోసం అందరి సహకారంతో మరింత కృషి చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బి గ్రేడ్ లో ఉన్న ఆలయాన్ని ఏ గ్రేడులో మార్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఉన్నట్లుగా పలు గ్రామాలను కలుపుకొని ఎండోమెంట్ కమిటీ వేసి ఎందుకు అందరు సహకరించాలని



తెలిపారు. అందరి ప్రమేయంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెల్మే శ్యామ్, సుర కంటి సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, మాజీ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాసరావు, సుభాష్ రెడ్డి, అచ్చయ్య గౌడ్, పెంటయ్య గౌడ్, కడెం రాజేష్ బాబు దూడల మధు గౌడ్ నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, సోమశివ, కొలను నిఖిల్ రెడ్డి, దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రణ రంగంగా మారిన త్రిబుల్ ఆర్ బాధితుల మహా ధర్నా

### రాచకొండ పోలీసుల పహారాలో ప్రధాన రహదారుల దిగ్బంధం

### భారీ కేడ్లను ఏర్పాటుచేసి ధర్నాను అడ్డుకున్న పోలీసులు

### ఉద్రిక్తత వాతావరణం లో కొనసాగిన ధర్నా

*భువనగిరి రూరల్ జనవరి 25 ప్రభాతవార్త*

:త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన రైతుల మహా ధర్నాకు అటు బిజెపి, ఇటు బిఆర్ఎస్ పార్టీలు మద్దతు తెలిపిన విషయం విధితమే, ఈ మహాధర్నా కు ప్రభుత్వం నుండి





అనుమతులు నిరాకరించినప్పటికీ ధర్నాకు పిలుపు ఇవ్వడంతో అడ్డుకునేందుకు పోలీసులు భారీ కేడ్లు, ముళ్లకంచలతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ధర్నాను నిర్వహించేందుకు త్రిబుల్ ఆర్ బాధిత రైతులతోపాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు మా భూములు మాకే కావాలంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ర్యాలీగా కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో మహా ధర్నా రణరంగంగా మారింది. ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్లోకి అనుమతించాలంటూ రోడ్డుపై బైటాయించి ధర్నా చేస్తున్న తరుణంలో కొంతమంది రైతులతో కలిసి బిజెపి నాయకులు మా భూములు మాకే కావాలంటూ నినాదాలు చేస్తూ వరంగల్ హైదరాబాద్ నేషనల్ హైవేపై ధర్నాకు దిగారు. నేషనల్ హైవే పై రెండువైపులా భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.ఈ తరుణంలో డిసిపి ఎం. రాజేష్ చంద్ర కల్పించుకొని రైతులతో పలు పార్టీల పాటు ముఖ్య నాయకులకు కలెక్టర్ కార్యాలయంలోకి వినతి పత్రాన్ని సమర్పించడానికి అనుమతి ఇవ్వడంతో బిజెపి రాజ్యసభ సభ్యుడు, ఓబిసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకుడు కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ యాదవ్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, త్రిబుల్ ఆర్ బాధితులు కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లి అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో మాట్లాడి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం త్రిబుల ఆర్ భూ బాధితులు ధర్నాలు విరమింప చేసుకున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల జిల్లా నాయకులు, మండల నాయకులు, త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో అరుదైన శస్త్ర చికిత్స

### మానవ తోకను శస్త్ర చికిత్స ద్వారా తొలగింపు

*బీబీనగర్ జనవరి 25, ప్రభాతవార్త:*



బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా మార్గదర్శకత్వంలో పీడియాట్రిక్ సర్జరీ విభాగం స్థాపించిన స్వల్ప కాలంలోనే అరుదైన శస్త్ర చికిత్స ను నిర్వహించి విజయం సాధించారు. శనివారం అవశేష మానవ తోకను శస్త్ర చికిత్స ద్వారా తొలగించి అసాధరమైన ఘనతను సాధించారు. ఇలాంటి శస్త్ర చికిత్స లు రెండు గత సంవత్సరం నిర్వహించారు. మెనింగ్ మైల ోసెల్, డయా స్టేమోటోవెృలియా వంటి సంక్లిష్ట పరి స్థితులతో సహా పీడియాట్రిక్ న్యూరో సర్జికల్ కేసులను ఈ విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా చేపట్టారు. టేస్టీక్యులర్ ట్యూమర్,విల్మ్స ట్యూమర్, హెర్నియా, హైడ్రోసెల్, హైపోస్పోడియోస్, నియోనాటల్ డొమైన్, అనోరెక్టాల్ వైకల్యాలు, ట్రాకియో ఏసోఫాగియల్, ఫిస్టులాలకు వంటి కేసులను ఈ విభాగం ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఈ విభాగం సామర్థం, నైపుణ్యం, అంకితభావం పట్ల, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని అభినందించారు. దేశంలోనే అత్యుత్తమ వైద్య నిపుణులు కొందరు ఏం ఆస్పత్రిలో ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు అత్యున్నమైన వైద్య సేవలు అందించడానికి ఎయిమ్స్ ఆస్పత్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ వైద్యుల బృందంలో ప్రొఫెసర్ డాక్టర్ శశాంక శేఖర్ పాండా, డాక్టర్ మానస రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేడు గరిడేపల్లి లో సంక్షేమ పథకాల పంపిణీ

*గరిడేపల్లి జనవరి 25, ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పంపిణీ కోసం మండలంలో గరిడేపల్లి గ్రామాన్ని అధికారులు ఎంపిక చేశారు. ఎంపిక చేసిన గరుడేపల్లిలో ఆదివారం లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కు సంబంధించిన సర్టిఫికెట్లను అధికారులు పంపిణీ చేయనున్నారు. దీనికోసం గరిడేపల్లిలో ఆదివారం ప్రత్యేకంగా గ్రామసభ ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. గ్రామసభలో సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాని చదివి వినిపించడంతోపాటు గ్రామసభలో హాజరైన లబ్ధిదారులకు సంబంధిత సంక్షేమ పథకాల సర్టిఫికెట్లను అందచేస్తారు. నాలుగు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు ఎంపిక లబ్ధిదారులందరికీ సర్టిఫికెట్లు అందించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

### రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారిప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలినూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

*భువనగిరి, జనవరి 25 ప్రభాతవార్త:*

జనవరి26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.4 నూతన



పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక




ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నరు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయుడికి ఘనంగా ఆకుపూజ

*హుజూర్ నగర్ రూరల్, జనవరి25, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో ని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ఆరాధిస్తూ నాగవల్లీ దళార్చన నిత్యపూజలు ఘనంగా నిర్వహించారు. బహుళ ఏకాదశి సంధర్భంగా అర్చకులు ప్రాతఃకాల పూజ, అర్చనల అనంతరం స్వామివారిని సింధూరంతో అలంకరించి మాన్యుసూక్త అభిషేకం, నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు. బెల్లం, అరటి పండ్లను నైవేధ్యంగా సమర్పించారు. ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులకు గోత్రనామాలతో ఆకుపూజలు, అర్చనలు, వాహన పూజలు విశేషంగా జరిగాయి.ఈ పూజా కార్యక్రమాలను అళహరి నర్సింహాచార్యులు శాస్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో టీ.వి చలపతి, మూడుంబై అన్వేష కుమారాచార్యులు భక్తులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# మిర్యాలగూడ కేంద్రంగా ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు

**-తప్పుడు నియామక పత్రాలతో మోసం చేసిన ముఠా గుట్టు రట్టు**

**-అరుగురిపై కేసు నమోదు..ఇరువురి అరెస్ట్: రూ.1.50లక్షల నగదు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు**

*మిర్యాలగూడ, జనవరి 25 (ప్రభాతవార్త)*




నిరుద్యోగుల అశలను సొమ్ము చేసుకునేందుకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ కేంద్రంగా గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రం పేరిటనిరుద్యోగ యువతే లక్ష్యంగా పాల్గొని మోసం చేసిన ముఠా గుట్టు రట్టయింది. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్‌రాజు శనివారం ఘటన వివరాలను వెల్లడిస్తూ అంధ్రప్రదేశ్‌లోని నంద్యాలకు చెందిన రాసపుత్ర రాఘవేందర్ అలియాస్ రాజు, హైద్రాబాద్‌కు చెందిన ప్రధాన నిందితుడు కాశీం ఉద్యోగ వేటలో ఉన్న నిరుద్యోగులను పసిగట్టి వారి అమాయకత్వాన్ని, అవకాశాన్ని, అసరా చేసుకొని పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామమని మాయ మాటలు చెప్పి స్థానికంగా ఏజెంట్లను నియమించుకున్నారు. పట్టణంలోని సుందర్‌నగర్‌కు చెందిన రాళ్లపల్లి శ్రీధర్ అనే ఏజెంట్ ద్వారా విద్యానగర్‌కాలనీలో రెండు ఎలక్ట్రిషన్ గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రంఅనే సంస్థను ఏర్పాటు చేసి పలువురు నిరుద్యోగులకు హోంగార్డు, ఏఎన్ఎం, ఇతర ఒప్పంద ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుండి లక్షలరూపాయలు వసూలు చేసి తప్పుడు నియామక పత్రాలు అందజేస్తున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని సుందర్‌నగర్‌కు చెందిన వేముల వంశీహోంగార్డు ఉద్యోగ నిమిత్తం నిందితులకు 12 లక్షల రూపాయలు ఇచ్చాడని, అతనికి తప్పుడు నియామక పత్రం అందజేయడంతో అనుమానం వచ్చిన సదరు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదుపై విచారణ చేపట్టిన వన్‌టౌన్ పోలీసులు శ్రీధర్, రాఘవేంద్రరావులను అరెస్ట్‌చేసి విచారించగా తాము ఏజెంట్లుగా వ్యవహరిస్తూ నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన 9మందినిరుద్యోగుల నుండి రూ.45.10లక్షలు వసూలు చేసి తప్పుడు నియామకపత్రాలు ఇచ్చి మోసం చేసి కనిపించకుండా తిరుగుతున్నారన్నారు. శనివారం నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి రూ.1.50లక్షల నగదు, రెండు స్మార్ట్ ఫోన్లు, బయోడేటాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన కాశీం, ఎల్ల చంద్రయ్య, రాళ్లపల్లి నారాయణ, రాళ్లపల్లి పార్వతమ్మలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారి సమాచారం తెలిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో టూటౌన్ సిఐ నాగార్జున, వన్‌టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి పాలకమండలి సేవలు అభినందనీయం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జనవరి 25 (ప్రభాతవార్త)*





మిర్యాలగూడ పట్టణ సమగ్రాభివృద్ధికి మున్సిపల్ పాలక మండలి చేసిన సేవలు అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. పాలక మండలి ముగింపు సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలోమున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తోకలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల, మున్సిపల్ అధికారుల, సిబ్బంది సహకారంతో రాజకీయాలకతీతంగాపట్టణ అభివృద్ధిదే లక్ష్యంగా, ప్రత్యేక విజన్‌తో పనిచేసి శివారు వార్డుల్లో మౌలిక వసతులను కల్పించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టారన్నారు. గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఉన్న పట్టణాన్ని స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ స్ఫూర్తితో త్రాగు నీరు పారిశుద్ధ్యంతో పాటు, పచ్చదనం, సుందరీకరణ పనులను చేపట్టారన్నారు. చెత్త, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు 'నేను-నా మిర్యాలగూడ' అనే నినాదస్పూర్తితో సేవలందించారన్నారు. పట్టణాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా పట్టణ అభివృద్ధికి మీరు అందించిన సేవలు చాలా అమోఘమని, పదవులు ఉన్నా లేకున్నా పట్టణాభివృద్ధికితమ వంతు సలహాలు సూచనలు అందజేయాలన్నారు. తదుపరి కౌన్సిల్ ఎన్నికయ్యేంత వరకు మీ గౌరవం మీకు దక్కుతుందన్నారు. అనంతరంపాలకవర్గాన్ని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డిఇ వెంకన్న, టిపిఒ సోమయ్య, ఫ్లోర్ లీడర్ ఇలియాస్,కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మీభార్గవ్, మల్లం రమేష్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, చల్లా నాగమ్మ వెంకన్నయాదవ్,చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, కుర్రా చైతన్య, పత్తిపాటి సంజననవాబ్, పందిరి అనితకృష్ణ, అమృతం దుర్గాసత్యం, పొదిల చంద్రకళ, వెంకటమ్మ, జాని, సాదేకాబేగంఖాదర్, కర్రె ఇందిరాగోవింద్‌రెడ్డి,దేశిడి శేఖర్‌రెడ్డి, మెప్మా బక్కయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం

*త్రిపురారం.(ప్రభాతవార్త):*

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటునే ఆయుధంగా వినియోగించుకోవాలని తహసిల్దార్ గాజుల ప్రమీల అన్నారు. 75వ జాతీయఓటర్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో మానవహారం గా ఏర్ప డి ప్లే కార్డులు చేతబూ ని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించి తనకు నచ్చిన నాయకుని ఎన్నుకునే అవకాశం కల్పించారన్నారు. సమాజ మార్పు కొరకు విద్యావంతులు మేధావులు ఓటు యొక్క ప్రాధాన్యాన్ని తెలియ చేస్తూ అవకాశాన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వై ప్రసాద్, మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ కల్పన, కలకొండ శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

*.... తుంగతుర్తి జనవరి 26. (ప్రభాతవార్త*



ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజా మోహన్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించి మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా ఓటరు గానమోదు చేసుకోవాలని అన్నారు ఈ మేరకు విద్యార్థులకు ఓటర్ నమోదుపై అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థులచే ఓటర్ నమోదు పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పుల్లయ్య గణేష్ మరియు అధ్యాపకులు మధుకర్,నాగయ్య ,భగత్ సింగ్ ప్రవీణ్ ,రాంబాబు ,ప్రదీప్ నాగేశ్వరావు ,అనిత ,దయాకర్ సంతోష్ , సోనిప్రియ మరియు అధ్యాపకేతర బృందం బిక్షం వీరయ్య ,ఆరిఫ్ భూమన్న మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ వార్త

## ఘనంగా టాటా ఇన్సూరెన్స్ సంకల్ప యాత్ర

**-ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

*మిర్యాలగూడ, జనవరి 25 (ప్రభాతవార్త)*




టాటా ఇన్సూరెన్స్ సంకల్ప యాత్రను మిర్యాలగూడ బ్రాంచ్ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. యాత్ర ర్యాలీని ఎంఇఓ బాలాజీనాయక్,వన్‌టౌన్ ఎస్ఐ సైదిరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి సామాన్యుడికి భీమా అందుబాటులో ఉండేలా టాటా ఇన్సూరెన్స్ అందుబాటులోకితెచ్చిన రతన్ టాటా స్పూర్తి అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోన్యాయవాది రవినాయక్, మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, వంశీ, లీడర్స్ ప్రవీణ్, నూకల రాంరెడ్డి, రజిత, సతీష్, రామూర్తి, నర్సింహ్మారెడ్డి,కిషోర్, రమణారెడ్డి, దానయ్యగౌడ్, శ్రీనివాస్, కిరణ్, వెంకట్, ఘంటా శ్రావణ్‌రెడ్డి, ఉమాపతి, మహేష్, భవాని, లక్ష్మయ్య, నిరంజన్ తదితరులుపాల్గొన్నారు.

## బిడబ్ల్యుఎఫ్ లెవెల్‌వన్ కోచర్స్‌కు రామకృష్ణ ఎంపిక

*మిర్యాలగూడ, జనవరి 25 (ప్రభాతవార్త)*

బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో నిర్వహించే బిడబ్ల్యుఎఫ్ లెవెల్‌వన్ కోచర్స్ కోర్సుకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడపట్టణానికి చెందిన కోచ్ మారబోయిన రామకృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామకృష్ణ ఎంపిక పట్ల నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.ప్రశాంత్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి.అంజయ్య, జిల్లా సెక్రటరీ పి.నవీన్, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ తహశీల్దార్‌గా హరిబాబు

*మిర్యాలగూడ, జనవరి 25 (ప్రభాతవార్త)*




మిర్యాలగూడ తహశీల్దార్ హరి బాబు అవార్డు అందుకున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్లలో సమ ర్థవంతంగా విధులు నిర్వహి ంచినట్లు గుర్తించిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం జిల్లా కేంద్రంలో నిర్వ హించిన కార్యక్రమంలో ప్రశ ంసప త్రంతో పాటు అవార్డు అందజేశారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగాఉత్తమ అధికారిగా అవార్డు అందుకోవడం పట్ల తహశీల్దార్ హరిబాబు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి పారు. అనంతరం తహశీల్దార్ హరిబాబుకు ఉత్తమ అవార్డు రావడం పట్ల మిర్యాలగూడ ఆర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..

*నూతనకల్.. జనవరి 25 (ప్రభాతవార్త).*

.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేసి అందరికీ ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు రంగోలి, వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల విద్యాధికారి రాములు నాయక్, ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బిఎల్ఓ లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగంతోపాటు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ల ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్స వం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాక్ పోలింగ్, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రామారావు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఓటు హక్కు ద్వారా నీతి, నిజాయితీ, ప్రజాసేవ కలిగిన నేతలను పాలకులుగా ఎన్నుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును డబ్బు, మద్యం, కులం వంటి వాటికి లొంగకుండా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు ఎస్.సునంద మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక రు ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు ఓటుహక్కు 21 సంవత్సరాలకు ఉండేదని, 1988వ సంవత్సరంలో జరిగిన 61వ




రాజ్యాంగ సవరణ వల్ల ఓటుహక్కు వయసు 18 సంవత్సరాలకు తగ్గించడం జరిగిందని, నేడు దేశంలో ప్రతి ఒ క రికీ 18 సంవత్సరాలు నిండితే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బాలరాజు,నాగార్జున,అ ధ్యాపకులు బి.శ్రీనివాస్,డాక్టర్ నగేష్,జి.స్వాతి,పి.శ్రీనివాస్,శ్రీకాంత్,మాలతి, అధ్యాపకేతర సిబ్బంది రాధ తదితరులు పాల్గొనా న్నరు.

# తోటి వారి పట్ల ప్రేమ, పరోపకారం, దయాగుణం జీవన విధానంగా మారాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త*



ఆధునిక యుగంలో ప్రతి ఒక రు ఇస్లాం మతం సూచించిన విధంగా తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండటంతోపాటు దయాగుణం, పరోపకారంలు జీవన విధానంగా మార్చుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర నల్‌లా బోర్డు మెంబర్, మెహర్‌బా ఫౌండేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మౌలానా గయాజుద్దీన్ రష్దీ అన్నా రు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో జల్సాయే ఆమ్(ముస్లిం మైనార్టీల ధార్మిక సమావేశం)లో పాల్గొని మాట్లాడుతూ మానవులలో సంపాదనపై వ్యామోహం పెరిగి నైతిక, సామాజిక విలువలు దిగజారుతునా న్నయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల,సోదరుల,ఇతర కుటుంబసభ్యుల పట్ల మమతానురాగాలు మరిచిపోయి డబ్బు, ఆస్తులు సంపాదన కోసం పరుగెడుతున్నారని అన్నారు. కుటుంబంలో నైతిక, సామాజిక విలువలు దూరమైతే సమాజ ం పూర్తిగా ప్రేమానురాగాలు లేని సమాజానికి దారితీస్తుందని అన్నారు. వితంతువులు,అనాథల పట్ల జాలి,దయాగుణం ఉండి అలాంటి వారిని ఆదుకోవాలని దైవ ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు వలయుసల్లం ప్రవచించిన విధంగా మానవ జీవితాన్ని మార్చుకుంటేనే విలువలు గల మనిషిగా సమాజంలో జీవించవచ్చన్నారు. కన్న తల్లిదండ్రులను, సోదరులను, సమాజంలోని ఇతర వ్యక్తులను ఎప్పుడు గౌరవంగా చూసుకోవాలని, నమాజ్, ఇస్లాం సూత్రాలు పాటించాలని కోరారు. అనంతరం ప్రపంచ శాంతికోసం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా సయ్యద్ రిజ్వాన్,అబ్దుల్ రహీం,మక్సూద్,ఉస్మానియా మజీద్ కమిటి మాజీ అధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ,షేక్ బిక్కన్,వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టర్ షేక్ సైదా,ఖాదర్‌సాబ్,అబ్బాస్ అలీ,జాన్‌సైదా,ఖయ్యూం,సిరాజ్,జావిద్,అబ్దుల్ రహీం,షేక్ షఫీ,ఎ ండి.ర జాలిబా పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మున్సిపాల్టీ అభివృద్ధిలో పాలకవర్గం పాత్ర గొప్పది

## - చైర్మన్ గెల్లి అర్చన రవి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధిలో 5సంవత్సరాల కాలంలో మున్సిపాల్టీ పాలకవర్గం, కౌన్సిలర్లు చేసిన అభివృద్ధి గొప్పదని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవిఅన్నారు. శనివారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో పాలకవర్గం పదవికాలం ముగుస్తున్న నేపథ్యంలో మున్సిపాల్టీలో జరిగిన ఆత్మీయ సన్మాన వీడ్కోలు సభలో ఆమె మాట్లాడుతూ 5 సంవత్సరాల పాలనాకాలంలో ప్రతి సభ్యుడు వార్డు అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డారని అందరి సహకారంతో పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అభివృద్ధిలో సహకరించిన స్థానిక ఎమ్మెల్యే, మ ంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర నాయకులందరికీ ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేసు_్తన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గం పట్టణ మున్సిపాల్టీలో పలు అభివృద్ధి కార్య క్రమాలకు ఆమోదంతెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి,కె.శ్రీనివాసరెడ్డి,కౌన్సిలర్లు జక్కుల వీరయ్య ,కస్తాల శ్రావణ్‌కుమార్,తేజావత్ రాజానాయక్,ములకపల్లి రాంగోపి,కెఎల్ఎన్.రావు,జక్కుల శంభయ్య,గంగరాజు,కొమ్ము శ్రీనివాస ,అమరబోయిన సతీష్,ఒరుగంటి నాగేశ్వరరావు,యరగాని గురవయ ్య,వీర్లపాటి గాయత్రి,దొంగరి మంగమ ్మ,ఆస్మానజీర్,పద్మశ్రీనివాస్,అట్లూరి మంజుల,సౌజన్య ,గుండా ఫణికుమారి,వెలిదండ సరిత వీరారెడ్డి,ఇందిరాల త్రివేణి,వేముల లక్ష్మి నాగరాజు,బొల్లెద్దు ధనమ్మ,కారింగుల విజయ వెంకటేశ్వ ర్లు,కుంట ఉపేంద్ర సైదులు,మున్సిపల్ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాన్ని ద్వేషించాలి నేరస్థులను కాదు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 25, ప్రభాతవార్త:*



నేరాన్ని ద్వేషించాలి తప్ప నేరస్తులను కాదని హుజూర్ నగ ర్ ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం స్థాని క సబ్ జైలు నందు జరిగిన న్యా య విజ్ఞాన సదస్సులో ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. జైలులో ఉన్న ఖైదీలకు విద్య, వైద్య, భోజన, వసతి సదుపా యాలు చట్ట ప్రకారం ఉంటాయ ని అవి సక్రమంగా ఖైదీలకు చేరక పోతే వెంటనే స్థానిక న్యాయ మూర్తి దృష్టికి తీసుకు రావాలని ఆయన ఖైదీలకు సూచించారు. కేసు విచారణ సమయంలో జైలు లో ఉన్న ఖైదీలను పోలీస్ ఎస్కా ర్టుతో కోర్టులో హాజరు పరచవల సి ఉంటుందని దాన్ని విస్మరించ వద్దని ఆయన జైలు అధికారులు కోరారు. జైలులో 90 రోజులకు మించి నిర్బంధం లో ఉన్నట్లయి తే ఆ కేసులో దర్యాప్తు సంస్థలు తమ దర్యాప్తు ను పూర్తి చేసి చార్జిషీట్ న్యాయ స్థానంలో దాఖ లు చేయనట్లయితే అటువంటి ఖైదీలు నేరంతో సంబంధం లేకుం డా బెయిలు పొందటానికి అర్హుల న్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని పేద ఖైదీలకు న్యాయ సేవా అధి కార సంస్థ తరఫున ఉచితంగా న్యాయ వాదిని నియమిస్తామ న్నారు. తప్పులు చేసి జైలుకు రావడం విచారకరమని ఈ పరిణామాలతో కుటుంబం చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఏదైనా పని చేసే ముందు విచక్షణతో ఆలోచిం చాలని ఆవేశాన్ని తగ్గించుకోవా లని ఆయన శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సూచించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరా వు అధ్యక్షతన జరిగిన ఈ సద స్సులో హుజూర్ నగర్, కోదాడ బార్ అసోసియేషన్ ల సభ్యులు ప్రదీప్తి, దీపిక, హేమలత, దుర్గా, శిల్ప, క్రాంతి, చనగాని యాదగిరి, నాగేష్ రాథోడ్, ఒట్టికూటి అంజ య్య, సైదా హుస్సేన్, రమణా రెడ్డి, వెంకటరెడ్డి, రామ లక్ష్మారెడ్డి, మద్దుల నాగేశ్వరరావు, రమేష్, నాగపాష, మందా వెంకటేశ్వర్లు, వెంకటాచలం, దొడ్డ శ్రీధర్, నాగ రాజు, నాగూర్ భాష, జైల్ సూప రింటెండెంట్ మంగ్తా నాయక్, జైల్ వార్డర్ మంత్రి ప్రగడ సీతారా మచంద్రరావు, న్యాయ శాఖ, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలం టీర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖైదీలకు న్యాయమూ ర్తులు పండ్లు పంపిణీ చేశారు.




# వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

*మేళ్లచెరువు జనవరి 25 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు,సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణభజనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట ్టరాచార్యులు,సుదర్శనం ప్రసాదాచార ్యులు,మోహన కృష్ణమాచారు ్యలు,నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచ ార్యుల ు,చెట్లూరి వాసుదేవాచార్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,బొర్రా రాజ గోపాల ం, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామాపురంలో 26న లబ్దిదారులతో గ్రామ సభ



*మేళ్లచెరువు జనవరి 25 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన మండలస్థాయి సమావేశంలో తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ 26వతేది ఆదివారం అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో ఇందిరమ ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా లబ్దిదారులతో గ్రామసభ నిర్వహించి మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందని అనా న్నరు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, గ్రామ పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం విక్రయం చేయరాదు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త*

నేడు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో మాంసం విక్రయం చేయడం నిషేధించడ మైందని కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి,ప్రజారోగ్య విభాగం మున్సిపాల్టీ విభాగంలు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. పట్టణ పరిధిలో ఎక్కడైనా చికెన్, మటన్, చేపలు, ఇతర మాంసం విక్రయాలుచేసే దుకాణాలు పూర్తిగా మూసివేయాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మున్సిపాల్టీ చట్టప్రకారం జరిమానాతోపాటు కఠిన చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

# అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి



*గరిడేపల్లి,జనవరి25 ప్రభాతవార్త*


ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అమలు కానీ హామీ లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని బిజెపి నాయకులు జనుగల శ్రీనివాస్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందేందుకు పథకాల పేరుతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు పోటీ చేయనున్నారని తెలిపారు.స్థానిక సంస్థల

# కౌన్సిలర్‌లు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### -పారిశుద్ధ్యం, మంచినీటి సమస్యపై దృష్టి పెట్టాలి

### -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల చివరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో పలు సమస్యలను మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే వాటిని అధికారుల తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తారమన్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వాటర్ సమస్య పారిశుధ్యం పైన ఎప్పటికప్పుడు,సందర్శించడం తో పాటు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గుట్ట పట్టణంలోని మూడవ వార్డులో గుంతను పూడ్చివేయాలని అధికారులకు తెలిపారు. తదుపరి కార్యచరణ వసతుల కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో వచ్చే ఎలక్షన్స్ వరకు ఇప్పుడున్న కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పాతగుట్ట, యాదగిరి పల్లి,అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాదగిరిగుట్టలో మూడు చెరువులను నింపడం,ఎండాకాలం నీళ్ల ఎద్దడి రాకుండా,.మిషన్ భగీరథ కోసం. 210 కోట్ల తో నూతంగా పైప్ లైన్ వేయడం ద్వారా,మర్చి ఏప్రిల్ వరకు ,నీళ్ల వస్తాయన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ నూతన భవనం నిర్మాణం కాబోతుందిన్నారు,గాంధీ నగర్ నుండి యాదగిరిపల్లి వరకు రోడ్డు నిర్మాణం అవుతుందన్నరు. 26 జనవరి సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను, ప్రతి మండలంలో ఒక గ్రామానికి ఎంపిక చేసి యూనిట్ గా పథకాలను అందజేస్తామన్నారు.

## రాజాపేటలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*రాజపేట, జనవరి 25 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవమును శనివారం డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఓటర్లతో సామూహిక ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, బీఎల్ఓ, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు. ఓటర్లతో ప్రతిజ్ఞ బీఎల్ఓ మహేశ్వరి చేపట్టారు. రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటర్లతో ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి కుమారి, బీఎల్ఓ మహేశ్వరి ఏఎన్ఎమ్ మాధవి, ఓటర్లు కర్ణాకర్, శేఖర్, వాణి, సరణ, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## కండ్లకు గంతలు కట్టుకొని రాజపేట మండల రైతు జేఏసీ నిరసన

*రాజపేట, జనవరి 25 ప్రభాతవార్త*



రైతుల నమ్మకాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేయవద్దని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని వెంటనే 15వ ప్యాకేజీ ద్వారా కాళేశ్వరం జలాలు రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులకు అందించాలని సాగునీటి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్గోకుల జస్వంత్ అన్నారు. శనివారం రాజపేట మండల కేంద్రంలో రైతు మండల జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ ఆధ్వర్యంలో చాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద కండ్లకు గంతలు కట్టుకొని రైతులు నిరసన చేపట్టారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ ఊట్కూరి అశోక్ గౌడ్, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బిజెపి మండల నాయకులు చిగుళ్ల బీరయ్య, గ్రామ శాఖ రైతు అధ్యక్షుడు నాగపురి పుల్లయ్య, టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు లింగాల సీతారాములు, వెంకటేశం, కృష్ణ, బాబు, మర్యాద బాల నర్సయ్య, పోయే రాజనర్స్, అనేకమంది రైతులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నినాదాలు చేశారు.

## దుర్భాషలాడిన మున్సిపల్ కమిషనర్ పై చర్య తీసుకోవాలని రాస్తారోకో

*నేరేడుచర్ల జనవరి 25.. నేరేడుచం*

ర్ల మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్ పనుల బిల్లుల కోసం డి సి సి బి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డివెళ్లగా దుర్భాషలాడిన మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి స్థానిక ప్రధాన కోడలు వద్ద బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాస్తారోకో చేశారు, ఈ రాస్తారోకోని ఉద్దేశించి డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ తనకు కాంట్రాక్ట్ బిల్లులు చెల్లించాలని మున్సిపల్ కార్యాలయనికి సాయంత్రం సుమారు 630 గంటలకు వెళ్ళగా ప్రజాప్రతినిధి అని చూడకుండా నానా దుర్భాషలాడాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన చర్య తీసుకోవడం లేదని,కమిషనర్ పై చర్య తీసుకునేంతవరకు ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని హెచ్చరించారు, ఈ రాస్తారోకోలో పట్టణ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, బి ఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, వినాయక రావు, జిలకర రామస్వామి, భరత్, చిట్యాల శీను, భాస్కర్, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నేడు మండలంలో సంక్షేమ పథకాల పంపిణీ

*హుజూర్ నగర్ రూరల్ , జనవరి 25, ప్రభాతవార్త*

: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల ధృవపత్రాలు మండలంలోని వేపలసింగారం గ్రామంలో ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పంపిణీ చేయనున్నట్లు ఇంచార్జీ ఎంపీడీవో లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . ఇందుకోసం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు . ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు ఎంపికైన లబ్ధిదారులందరికీ సర్టిఫికెట్లు ఆ సభలో అందించనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు .

## ఉత్తమ బి ఎల్ వో గా సుష్మ

*మోతె..జనవరి 25 ప్రభాతవార్త.*




..జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సిరికొండ గ్రామానికి చెందిన సుష్మ ఉత్తమ బి ఎల్ ఓ గా ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. శనివారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగాఉత్తమ బి ఎల్ వో గా సుష్మ అవార్డుతోపాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈమె మండలంలోని లాల్ తండ గ్రామపంచాయతీలో ఆశ వర్కర్ గా పనిచేస్తూ, బి ఎల్ వో గా విధులు నిర్వహిస్తుంది. ఉత్తమ బి ఎల్ వో గా ఎంపిక చేసినందుకు అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.




## స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తొమ్మిదవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నాణ్యతగా త్వరగతిగతిన పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులకు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

### -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అర్హులందరికీ ఈ సంక్షేమ పథకాలు అంది ఎలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, మార్గదర్శకాలు అనుకూలంగా చుడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూషోల్లా శ్రీనివాస్ సొంత నిధులతో రూ.1 లక్ష 20వేలతో 120 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటు పౌరులకి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు

**18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలి**

**ఓటు వేయటం పౌరులు బాధ్యతగా భావించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట )

ఓటు హక్కు అనేది పౌరులకి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు వేయటం బాధ్యతగా భావించి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని అన్నారు. పార్లమెంట్ ద్వారా కేంద్ర జాబితాలో ఉన్న అంశాలపై చట్టాలు చేసేందుకు పార్లమెంట్ సభ్యులను ,శాసన సభ ద్వారా రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలపై చట్టాలు చేసుకునేందుకు రాష్ట్ర శాసన సభ్యులని ఎన్నుకుంటామని తెలిపారు. భారతదేశం లో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ అనే మూడు అంచెలా వ్యవస్థ ,అలాగే 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపాల్టీ వ్యవస్థ ఏర్పాటు చేయటం జరిగిందని ప్రధానమంత్రి నుండి వార్డు మెంబర్ వరకు ఉన్న ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం 326 వ అధికరణ ద్వారా పౌరులకి ఓటు హక్కు కల్పించటం జరిగిందని, బ్రిటిష్ పాలిత భారతదేశం లో కొందరికి మాత్రమే ఓటు హక్కు ఉండేదని తదుపరి స్వతంత్ర భారతదేశం లో 21 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని,1988 వ సంవత్సరం లో 61 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు ని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరికి కల్పించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకుంటే బూత్ లెవల్ లో బి యల్ ఓ పరిశీలించి ఆమోదం కొరకు ఎ ఈ ఆర్ ఓ (తహసీల్దార్) కి పంపటం జరుగుతుందని,తదుపరి ఎ ఈ ఆర్ ఓ ఆమోదం తెలిపిన తర్వాత ఈ ఆర్ ఓ (ఆర్డీఓ )ఓటు హక్కు కల్పించి ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసి ఎన్నికలలో ఓటు వేసే అవకాశం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి లో ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈ వి యం ల ద్వారా, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని 2023 నవంబర్ లో రాష్ట్ర శాసన సభ సభ్యుల ఎన్నికలు జరిగాయని అప్పుడు జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు అయినది కానీ తదుపరి 2024 మే లో జరిగిన




పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో 74 శాతమే నమోదు అయిందని తెలిపారు. పౌరులు ఓటు వేయటం అప్షన్ లాగా కాకుండా బాధ్యతగా భావించి కుల, మతాలకు అతీతంగా నిస్పక్షపాతంగా పాలకులను ఎన్నుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో అక్షరాస్యత తక్కువ ఉన్న ప్రజలు ప్రతి ఎన్నికలో ఓటు వేస్తున్నారు కానీ అర్బన్ ప్రాంతంలో అక్షరాస్యత ఎక్కువ ఉన్న ఓటింగ్ శాతం మాత్రం తక్కువ నమోదు అవుతుందని, పౌరులకు ఎక్కువ అవగాహన కల్పించి ఎక్కువ పోలింగ్ శాతం నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వచ్చే ఎన్నికలలో ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి పోలింగ్ శాతం ని పెంచాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు ప్రతి ఒక్కరిచే కలెక్టర్ ఎన్నికల ప్రతిజ్ఞ చదివించారు. తదుపరి కలెక్టర్ కొత్త ఓటర్ కార్డులు యువతకి అందజేశారు అలాగే సీనియర్ సిటిజన్స్ ని, భవిత కాలేజీ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి లను సన్మానించారు. బెస్ట్ ఈ ఆర్ ఓ గా విధులు నిర్వహించిన హుజూర్నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ లకి, ఎలక్షన్ సూపరిటెండెంట్ శ్రీనివాస్ రాజ్ కి అలాగే ఎ ఈ ఆర్ ఓ లుగా విధులు నిర్వహించిన సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, హుజూర్నగర్ తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ఎలక్షన్ డి టిలు కోదాడ డిటి సుధారాణి, హుజూర్నగర్ డిటి కమలాకర్, తుంగతుర్తి డిటి కంట్లమయ్య లకు, బెస్ట్ బి యల్ ఓ గా సూర్యాపేట 109 పోలింగ్ కేంద్రం బి యల్ ఓ బంగారు పద్మ కి కలెక్టర్ మెమెంటో అందజేశారు. ఎలక్షన్ ఆపరేటర్ లుగా విధులు నిర్వహించిన 11 మందికి,20 మంది బి యల్ ఓ లకు కలెక్టర్ సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ లు శ్రీనివాస్ లు, సూర్యనారాయణ, వేణుమాధవ్,ఎలక్షన్ సూపరిటెండెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు,తహసీల్దార్ లు, నాయబ్ తహసీల్దార్ లు,ఎలక్షన్ ఆపరేటర్లు, బి యల్ ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్,భవిత కాలేజీ విద్యార్థులు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు పండుగ తలపించేలా ఏర్పాట్లు అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవర

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి,4 సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని పండుగ వాతావరణాన్ని తలపించేలా అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరం నుండి కలెక్టర్ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను గ్రామంలోని ప్రముఖులను ఆహ్వానించాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. బాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, సిపిఓ కిషన్, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, డిపిఓ నారాయణరెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, ఏవో సుదర్శన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లను పరిశీలించి గణతంత్ర దినోత్సవ పరేడ్ ప్రాక్టీస్ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శనివారం పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేసినారు. వేడుకలకు వచ్చే పౌరులకు ఎలాంటి అవసరం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ కమాండర్ గా ఆర్ ఐ నారాయణ రాజు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పీ గారు, జనార్ధన్ రెడ్డి గారు, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహా చారి, ఆర్ ఐ నరసింహ, పరేడ్ సిబ్బంది ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

మోతె.. జనవరి 25 ప్రభాత వార్త..

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మండలంలోని కర్కాయల గూడెం, ఉర్లుగొండ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబ సభ్యులకు శనివారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు అందజేశారు.




## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ బీఎల్ఓగా అవార్డు అందుకున్న బి ఎల్ ఓ లు

తుంగతుర్తి.జనవరి 26. ప్రభాతవార్త




జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి మండలంలో ఐదుగురు అంగన్వాడి టీచర్లకు నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు గాను ఉత్తమ బి ఎల్ ఓ గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా ఉత్తమ బీఎల్ఓ అవార్డులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకున్న వారిలో అంగన్వాడి టీచర్లు ఏ అనిత. కే మంగమ్మ. కే అమృత. జి శోభ. డి ఉమామహేశ్వరి. సిహెచ్ రజిత లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చేసిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన అధికారులకు, అందుకు సహకరించిన సీడీపీఓకు, ప్రజలకు, మా సహచర అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మోతె .. జనవరి 25 ప్రభాతవార్త...



18 సంవత్సరాలు నిండి నయువతి, యువకులు ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సంఘమిత్ర అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఓటు యొక్క విలువను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు శోభ బాయ్, రెవెన్యూ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతను పరిశీలించిన సెక్యూరిటీ సిబ్బంది

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా పోలీసు శనివారం భద్రత చర్యలు చేపట్టింది. వేడుకలు నిర్వహించనున్న జిల్లా కేంద్రంలో పోలీస్ సెక్యూరిటీ సిబ్బంది భద్రత చర్యలను చేపట్టారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సెక్యూరిటీ సిబ్బంది జిల్లా కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. హైటెక్ బస్టాండ్, కొత్త బస్టాండ్, ఫ్లై ఓవర్, పాత బస్టాండ్, పరేడ్ గ్రౌండ్ కు వచ్చే రోడ్డు మార్గాలను, పాత భవనాలు, రద్దీ ప్రదేశాలు తనిఖీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరవుతున్న అతిథులు, అధికారులు, విద్యార్థులు, పౌరులు, ప్రజాప్రతినిధులు రక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించాం అని సెక్యూరిటీ సిబ్బంది పేర్కొన్నారు. రోడ్ ఓపెనింగ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సంక్షేమ పథకాలకు శ్రీకారం

**- మధ్యాహ్నం ఒంటిగంటకు లాంఛనంగా ప్రారంభం**

**- ఎంపిక చేసిన గ్రామాల్లో అమలు చేయనున్న అధికారులు**

**- లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందచేయనున్న అధికార యంత్రాంగం**

*హుజుర్‌నగర్(గరిడేపల్లి) జనవరి 25 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను పంపిణి చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఎంపిక చేసిన గ్రామంలో గ్రామసభ నిర్వహించి దానిలో ఎంపికైన లబ్ధిదారులకు పథకాలను పంపిణి చేయనున్నారు. గత నాలుగురోజులుగా నిర్వహించిన గ్రామసభలు పూర్తికావటంతో ప్రభుత్వం పథకాల అమలుకు రంగం సిద్ధం చేసింది. దీనిలో భాగంగా హుజుర్‌నగర్ నియోజకవర్గంలో 7మండలాల్లో పథకాలు అమలుచేసే కార్యక్రమానికి అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఈకార్యక్రమంలో నాలుగు పథకాలకు సంబందించిన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందచేయనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. దీనికోసం ఆదివారం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. నాలుగు పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపిస్తారు. అనంతరం గ్రామసభలో అందుబాటులో ఉన్న లబ్ధిదారులకు సంబంధించిన సర్టిఫికెట్‌ను అందచేస్తారు. గ్రామసభలో సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాతో పాటు అర్హత వివరాలను కూడా గ్రామసభలో వివరించనున్నారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 7గ్రామాలను అధికారులు ప్రకటించారు. పాలకీడు మండలంలో జాన్‌పాడ్, నేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల, గరిడేపల్లి మండలంలో గరిడేపల్లి, హుజుర్‌నగర్ మండలంలో వేపల సింగారం,మఠంపల్లి మండలంలో రఘునాథపాలెం, మేళ్లచెర్వు మండలంలో మేళ్లచెర్వు, చింతలపాలెం మండలంలో దొండపాడు గ్రామాలను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఈగ్రామాల్లో నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికెట్లును అందచేస్తారు.




# జాతీయ ఓటర్స్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన

*రాజపేట, జనవరి 25 ప్రభాతవార్త*



జాతీయ ఓటర్స్ డే సందర్భంగా శనివారం రాజపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గైడ్ టీచర్ సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు పూల్ల శిరోమణి ఈ వినూత్న మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులందరూ సహకరించడంతో విజయవంతమైంది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం విద్యార్థుల పూర్తి భాగస్వామ్యంతో ఉత్సాహంగా జరిగింది. మొదటగా మాక్ పోలింగ్ విధానాలను పూల్ల శిరోమణి విద్యార్థులకు వివరించారు. దీంతో ఎన్నికలు పోటీ చేసే అభ్యర్థులు, ఓటర్ల జాబితా బ్యాలెట్ పేపర్, ఓటు హక్కు వినియోగించుకోవడం, ఎన్నికలు నిర్వహించే విధానం, పోలింగ్, బ్యాలెట్ బాక్సులు సీల్ చేయడం, ఓట్ల లెక్కింపు, నమోదు, గెలుపొందిన అభ్యర్థుల జాబితా వివరాలు, ప్రమాణ స్వీకారం, ధ్రువీకరణ పత్రాలు అందజేయడం లాంటి పూర్తి ఎన్నికల ప్రక్రియను విద్యార్థులే నిర్వహించారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ పూల్ల శిరమని మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి వివరిస్తూ, ఎన్నికల ప్రక్రియ, ఓటు నమోదు చేసే కార్యక్రమం, ఓటు వేయడం, వేలుపై ఇంకు వేయడం ఇతర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శిరోమని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల శిరోమణిని రాజపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు మిగతా ఉపాధ్యాయులు సహకరించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల విద్య విధానంలో మాక్ పోలింగ్ పై అవగాహన నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఉప్పల రమేష్ అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కిరణ్, ఉపాధ్యాయులు మంజుల, మాధవి లత పి. శిరోమణి అనురాధ జానకి అండాలు సరిత శిరీష లతో పాటు ప్రిసైడింగ్ ఆఫీసర్ గా శిరీష, ఏపీవోగా సరిత, పిఓలు నవీన కావేరి పావని, పోలీసు అధికారులుగా ఎం. నందిని, రూట్ ఆఫీసర్ గా బి. నందిని లు చక్కగా వ్యవహరించారు. వారిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

*.. ఆలేరు జనవరి 25 ప్రభాతవార్త*



ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య అన్నారు. శనివారం ఆలేరు పురపాక సంఘం లో స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల జాతీయ ఓటర్ దినోత్సవం ఘనం గా నిర్వహించరు. ఈ కార్యక్రమం లో మంద సోమరాజు,రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, అధ్యాపక బృందం బాల లక్ష్మి. గోపి, శ్రీకాంత్, పద్మారావు,. అనుష, చంద్రకుమార్. అనిల్.తదితరులు పాల్గొన్నారు

# బుర్గు నారాయణ గౌడ్ కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం

*మోటకొండూర్ జనవరి 25ప్రభాతవార్త*



ప్రభాతవాకౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమేరికా ట్రస్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాంచారి పేట గ్రామానికి చెందిన బుర్గు నారాయణ గౌడ్ గీత కార్మికుడు ఆనార్యోగంతో మరణించడంతో అతని కుటుంబ సభ్యులకు శనివారం పరామర్శించి .20 వేల రూపాయల ఆర్థిక సహాయం కనా ప్రతినిధి నాతి గణేష్,కే జి కే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కే జి కే ఎస్ జనగామ జిల్లా నాయకులు బస్వగాని మహేందర్, నంచారిపేట సొసైటి అధ్యక్షులు కల్లూరి సత్య నారాయణ,ఉపాధ్యక్షులు గణగాని నాగరాజు, శిగ అంజయ్య,పోతగని సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, వెంకట్రావు,యాదయ్య,శ్రీనివాస్,సాయిలు,సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం పుర: ప్రజల వెన్నంటే ఉంటా

*ఆలేరు జనవరి 25 ప్రభాతవార్త*



ప్రజా ప్రతినిధిగా సంబంధం లేకుండా నిత్యం పుర : ప్రజల వెంటే ఉంటా అంటూ ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా శనివారం మున్సిపల్ చైర్మన్, మేనేజర్ అధ్యక్షతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ కార్యాలను ఆత్మీయ వీడుకోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ లు హాజరయ్యారు. ముందుగా పాలకవర్గం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం సభ్యులు ఎంతగానో కృషి చేశారని అన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులకు శాలువా, మూమెంటో లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్ లు చింతపణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి, బేతి రాములు,గుత్తా శమంతక రెడ్డి, సంగు భూపతి, రాయపురం నర్సింహులు, మోర్చాలా సునీత, కందుల శ్రీకాంత్, జుకంటి శ్రీకాంత్,కో ఆప్షన్ మెంబర్ ఎండీ రియాజ్, బింగి లతా, బుల్య రాణి, సీసా రాజేష్ మేనజర్ శారదా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ సభ్యులు ప్రజల సహకారం మరువలేనిదని చైర్మన్ చెప్పారు.

# ప్రభుత్య భూమి కాపాడాలంటూ వినతి పత్రం అందజేత

*ఆలేరు జనవరి 25 ప్రభాతవార్త*



పురపాలక సంఘం 6 వ వార్డు బహదూర్ పేట 99,100,సర్వే నెంబర్ లో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ భూమిని కబ్జా, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ అధ్యర్యంలో శనివారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఆలేరు తహసిల్దార్ అంజి రెడ్డికి, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, చైర్మన్, లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా మున్సిపల్ , రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, సిద్దిరాజు,శ్రీరాములు,లక్ష్మణ్, పర్శి నరేష్, పల్లె మహేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ కుండీ ధ్వంసం కాపర్ వైర్ చోరీ

*రాజాపేట, జనవరి 25 ప్రభాతవార్త*

రాజపేట రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ భాయి వద్ద ట్రాన్స్ఫార్మర్ కుండి ధ్వంసం చేసి అందులోని కాపర్ వైరును గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. శనివారం బాధిత రైతు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

*మోటకొండూర్ జనవరి 25*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్, ఎం ఈ ఒ కే రఘురాం రెడ్డి, ఉపాధ్యాయ బృందం, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సీఎం కేసీఆర్ హయాంలో నే సబ్బండ వర్గాలు హర్షం

*ఆలేరు జనవరి 25 ప్రభాతవార్త*

మాజీ సీఎం కేసీఆర్ హయాంలో నే సబ్బండ వర్గాలు సంతోషంగా ఉండేవారని కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలలైనా ప్రజాపాలన గ్రామ సభలో నిరసన తో అద్దం పట్టినట్టు కనిపిస్తుందని ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణ కేంద్రం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నిరసనలు, అరెస్టులు, అప్రజా ప్రజాస్వీకం అని, ప్రజా పాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, దరఖాస్తుల పేరుతో ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతానని తెలిపారు. దమ్ముంటే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు నిర్వహించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,కౌన్సిలర్ బేతి రాములు, మొరిగాడి వెంకటేష్, మాజి డైరెక్టర్ కుండే సంపత్,బింగి రవి, అరె రాములు,సంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## డప్పు ప్రదర్శనను విజయవంతం చేయాలి

*: ఆత్మకూరు(ఎం) జనవరి 25 ప్రభాతవార్త*

:ఈనెల 27న నిర్వహించనున్న డప్పు ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సింగారం,రహీంఖాన్ పేట గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన ప్రచారంను నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించుకోవన్నని రాష్ట్ర ప్రభుత్వాలు వారి జనాభా ధమాషా ప్రకారం వర్గీకరణ అమలు చేయవలసిందిగా తీర్పు ఇచ్చిందని, ఈనెల 27న యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఫిబ్రవరి 7 హైదరాబాద్ నడిబొడ్డున వేల గొంతులు లక్ష డప్పులు కళాకారులతో మాదిగల గుండె చప్పుడు వినిపించబోతున్నారు, అందుకోసం వెయ్యి గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం యాదాద్రి జిల్లా పరిధిలోని ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరూ ఇంటికో డప్పును సంకన వేసుకొని రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్



మందుల లింగస్వామి మాదిగ,మాజీ సర్పంచ్ జామ యాదయ్య మాదిగ,మండల నాయకులు మందుల విజయ్ మాదిగ,కానుకుంట్ల నవీన్,గ్రామ శాఖ సీనియర్ నాయకులు గురుకు యాదగిరి,బూడిద ఆంజనేయులు, ,గంధముల లక్ష్మి, నరసమ్మ ,యాదమ్మ,సీనియర్ నా యకులు మందుల ఇసాక్, మందుల కృష్ణ,మందుల మహిపాల్,జామ కరుణాకర్, మందుల ఆశీర్వాదం,మందుల సాగర్,మందుల స్వామి,మందుల రాజు ,మందుల కృష్ణంరాజు, మందుల అమరేందర్,మందుల మాధవ్,మందుల లక్ష్మయ్య, మందుల వీరయ్య,మందుల వెంకటయ్య,మందుల శ్రీధర్,జామ సుధాకర్,జామ ప్రవీణ్,మందుల శీను,మందుల కృష్ణయ్య,మందుల బిక్షపతి,మందుల రామప్ప,జామ దుర్గాప్రసాద్,మందుల రాములు, శీను,యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## క్రీడా స్ఫూర్తితో లక్ష్యాన్ని చేరాలి

**రామన్నపేట ఎస్ఐ పి. మల్లయ్య**



*రామన్నపేట జనవరి 25 ప్రభాతవార్త*

క్రీడా స్ఫూర్తితో లక్ష్యాన్ని చేరాలని రామన్నపేట ఎస్సై పి.మల్లయ్య అన్నారు. మండలంలో ని ఇందిరాపాలనగరం జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ను రామన్నపేట ఎస్ఐపి మల్లయ్య ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలమణి నరసయ్య,పూస బాలకిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, మల్లం మల్లయ్య, రుద్రాల విక్కి, కంబాలపల్లి నరేష్, పబ్బు మచ్చిందర్, కేస సాయి, కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ మంజూరుపై హర్షం,పాలాభిషేకం

*భువనగిరి రూరల్ జనవరి 25 ప్రభాతవార్త*

కేంద్రంలోని హైదరాబాద్ టు వరంగల్ 163 జాతీయ రహదారి పై సింగన్నగూడెం చౌరస్తా వద్ద అండర్ పాస్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రవాణా శాఖ మంత్రి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి,కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, 9వ వార్డు కౌన్సిలర్ నల్లమాస సుమ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సింగన్నగూడెం చౌరస్తా వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా ప్రమాదాల నివారణకు అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంతో వెంటనే స్పందించి మంజూరు చేయడం పట్ల



వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,పాదరాజు ఉమా శంకర్ రావు, కౌన్సిలర్లు బొర్ర రాకేష్ , జనగాం కవిత నరసింహాచారి,ఉదరి లక్ష్మీ సతీష్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ కోళ్ల భిక్షపతి,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,పట్టణ ఉపాధ్యక్షులు యట వెంకట్, ఎదగాని సంతోష్, గోటి రాజేష్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*రామన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త*



మండలంలో శనివారం ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ లాల్ బహదూర్ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూక్యా యాకూబ్ నాయక్ రెవిన్యూ సిబ్బంది ఆర్ఐలు శోభ, రాజేశ్వర్, గాలయ్య, వినిత, స్రవంతి, శైలజ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం

*నేరేడుచర్ల జనవరి 25 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని స్పందన జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, స్థానిక ప్రభుత్వ కళాశాల, స్పందన కళాశాల విద్యార్థులకు, ఓటర్ దినోత్సవం పై వ్యాసరచన పోటీలను నిర్వహించి ఓటు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కు వరం లాంటిదని అన్నారు. యువతి ,యువకులు, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్పందన , ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యాపకుడు సైదులు, స్పందన కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ రెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి రాపోలు నవీన్ అధ్యాపకులు నగేష్ శ్రీనివాస చారి ,సైదిరెడ్డి , ఆంజనేయులు, కావ్య పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్ జనవరి 25, ప్రభాతవార్త*



మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనుక బోయిన శ్రీనివాస్ నిమ్స్ ఆ సుపత్రిలో వైద్య సేవల కొరకు శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 2,50,000 రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు , ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ముత్యాల గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు పెంటపోయిన రాము, నాయకులు అరిగే వెంకటేష్, చంద్ర గాని కొండల్ గౌడ్,ఎండి అప్సర్, పంజాల పెద్ద శ్రీనివాస్ గౌడ్, వాకిటీ చంద్రశేఖర్ రెడ్డి, బొబ్బిలి అంజయ్య, అరిగే శ్రీధర్, బొడ్డు శివ, శివగల ధనరాజ్, గంజి శివ, దేశం విజయ్ ఆరు ముళ్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎండి అఫ్రోజ్ అలీ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామికి సహస్రనామ ఫల పుష్పార్చన

*హుజూర్ నగర్ రూరల్, జనవరి25, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని శ్రీ శాల్మలికంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం సహస్రనామ ఫల పుష్పార్చన ఘనంగా నిర్వహించారు . సుప్రభాత సేవ , ప్రాతఃకాల పూజ, నిత్య ఆరాధన అనంతరం అభిషేకం నిర్వహించారు . బాలభోగం నివేదన మంగళా శాసనం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిపారు . తదుపరి పలురకాల ఫల పుష్పాల తో సహస్రనామ ఫల పుష్పార్చన తో స్వామి అమ్మవార్లను అలకరించారు. మహానివేదన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలో రాంపల్లి శ్రీనివాస్ , మనిషా, గాదె రాజశేఖర్, ప్రియాంక,ధర్మకర్తలు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు,మాడుగుల కనకయ్య,సురభి సైదులు, శ్రీనివాస్ రావు, మాధవి,పద్మ,కవిత, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడిన పత్రికా విలేకరిని పరామర్శించిన నాయకులు

*గరిడేపల్లి జనవరి 25 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కింద పడటం తో గాయపడిన ఒక పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయుడు ఒగ్గు విశాఖ ఆదివారం ఎమ్మార్పీ ఎస్ నాయకులు పరామర్శించారు. గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన బొగ్గు విశాఖ ఒక పత్రికలో చాలాకాలంగా పాత్రికేయునిగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన హుజూర్నగర్ నుంచి సర్వారం గ్రామానికి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు దీంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స పొందుతున్న విశాఖను కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి గళ్ళ వెంకటేశ్వర్లు, హుజూర్నగర్ ఎంఆర్పీఎస్ అధ్యక్షులు నాగయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మీసాల శరత్, మంద వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న విశాఖకి సహాయం అందించేందుకు విషయాన్ని మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు.

## పశువైద్యశాలకు ఎలక్ట్రిక్ స్టవ్ అందజేత

*హుజూర్ నగర్ రూరల్, జనవరి25,*

ప్రభాతవార్త: మండలంలోని బూరుగడ్డ ప్రభుత్వ పశువైద్యశాలకు హుజూర్ నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ శనివారం ఎలక్ట్రిక్ స్టవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో సెమన్ స్ట్రాలు, ఇంజక్షన్ నిడిల్స్ స్టెరిలైజ్ చేయుటకు ఎలక్ట్రిక్ స్టవ్ అవసరం ఉందని సిబ్బంది తన దృష్టికి తీసుకు రావడంతో వైద్యశాలకు స్టవ్ అందజేసినట్లు చెప్పారు . గ్రామంలో పశు వైద్య సేవలు మరింత మెరుగ్గా అందించాలన్నారు . ఈ కార్యక్రమంలో ప్రమీల ,యరగని భిక్షం గౌడ్ , సోమగాని నాగేశ్వరరావు, జాజుల వీర ఖాసిం, కస్తాల వెంకన్న ,సోమగాని నరేష్ పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లోనే

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, జనవరి 25 ప్రభాతవార్త:





దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియె వాగించకోవాలని జిల్లా కలెక్టర్ హనమంత రావు అనా న్నరు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుండి భువనగిరి బస్ స్టాండ్ వరకు నిర్వ హించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికా రులు, విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు – మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు. ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చునన్నారు. 18 ఏళ్ళు నిండిన అందరూ ఈ అవకాశాన్ని సద్వి నియె వాగంచే సుకుకోవాలని, ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదని, పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఓటరు నమోదు , ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రెవిన్యూ అదనపు కలెక్టరు వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్ , మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణా రెడ్డి, ఎంపీడీవో నవీన్ కుమార్ ఇతర అధికారులు, పట్టణ ప్రజలు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం

తిపురారం.(ప్రభాతవార్త):



ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటునే ఆయుధంగా వినియోగించుకోవాలని తహసిల్దార్ గాజుల ప్రమీల అన్నారు. 75వ జాతీయఓటర్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో మానవహారం గా ఏర్ప డి ప్లే కార్డులు చేతబూ ని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించి తనకు నచ్చిన నాయకుని ఎన్నుకునే అవకాశం కల్పించారన్నారు. సమాజ మార్పు కొరకు విద్యావంతులు మేధావులు ఓటు యొక్క ప్రాధాన్యాన్ని తెలియ చేస్తూ అవకాశాన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వై ప్రసాద్, మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ కల్పన, కలకొండ శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికే మునుగోడును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని, ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లోని గాంధీ పార్కులో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ సుస్థిర విజా ్ఞన సదస్సును ఆయన శనివారం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రస్టు నిరా ్వహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఆయన సందర్శించి పరిశీలించారు. 601 గాంధీ ప్రతిమల ప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వంద మంది విద్యార ఉథల మద్య కూర్చుని చరకాను తిప్పి చిన్నారులను మరింత ఉత్సా హవంతులను చేశారు. భారతీయ సాంప్రదాయ ఆట మల్కం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆస్తులు అంతస్తులు కాదు ఆరోగ్యమే ముఖ్యమన్నారు. కాలుష్య పరిశ్రమలపై రాజీపడే ప్రసక్తే లేదని, ప్రతి ఒక్కరు కాలుష్య పరిశ్రమలపై ఉక్కుపాదం మోపేందుకు ముందుకు సాగాలన్నారు. తనకు ఏ పదవి వచ్చినా అది నాకు బాధ్యతేనన్నారు. నిత్యం మంచి పనులు చేసే ప్రతి ఒక్కరు ప్రజల హృదయాల్లో ఉంటారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తన రాజీనామా ఈ ప్రాంత అభివృద్దికి ఎంతగానో దోహదపడిందని, తెలంగాణ రాష్ట్రానికే మునుగోడును ఆదర్శ నియోజవర్గంగా మరింత అభివృద్ధి చేయడం కోసం పాటుపడతామన్నారు. నియోజవకర్గంలో బెల్టు షాపుల నిర్మూలనతో నేరాల శాతం తగ్గింపోయిందన్నారు. పేదలకు అన్యాయం చేస్తే అవినీతిపరులను వదిలిపెట్టేంది లేదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రబుత్వ సొమ్ము, పేదల సొమ్ము జోలికి పోవద్దన్నారు. అనంతరం బంగారిగడ్డలో రూ.35 లక్షలతో నిర్మించిన రాయల్ యువజన సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, బతు ్తల విప్లవ్‌కుమార్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజవకర్గ అధ్యక్షులు కంచరకుంట్ల రాంరెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షులు డా॥గున్నా రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిపి.కృష్ణారావు, మండల కార్యదర్శి ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య, వనం మమత, రాజపేట శ్రీలత, ముటుకుల్లోజు నీరజ, పోలోజు జయశ్రీ, ఝాన్సీ రాణి, బద్దం స్వప్న, సింగిరెడ్డి రజిత, సువర్ణలక్ష్మీ, శారద, షామిని, కీర్తన, అండాలు, విజయలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులున్నారు.



# బోర్డు తిప్పేసిన జైభవాని బంగారు దుకాణం

**-బోరుమన్న ప్రజానీకం**

**-రూ.5కోట్లతో ఉడాయించాడని అసహనం**

**-దుకాణం ముందు బారులు తీరిన జనం**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :





యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని జైభవాని జ్యువెలరీ షాపు బోర్డు తిప్పేసిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. దీంతో సాయంత్రం సమయంలో అధిక సంఖ్యలో ప్రజలు షాపు ముందుకు వచ్చి రూ.5కోట్లతో ఉడాయించాడని ఆరోపిస్తూ నిరసనలు తెలియజేశారు. వివరాలలోకి వెళితే … గతంలో అధిక వడ్డీలు ఇప్పిస్తామని నమ్మపలికి బాధితుల వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు తీసుకుని, అదేవిధంగా కుదువ పెట్టుకున్న బంగారాన్ని తీసుకుని పరారయ్యాడని స్థానికులు వాపోయారు. ఇటీవల కాలంలో షాపు మూసి ఉండడం గమనించి షాపు యజమానికి, కుటుంబసభ్యులకు చరవాణి ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నిస్తే స్విచ్‌ఆఫ్ వస్తుందని తెలియజేశారు. షాపు ముందు అధిక సంఖ్యలో జనాలు బారులు తీరడంతో విషయం తెలుసుకున్న సీఐ రమేష్ సంఘటన స్థలం వద్దకు చేరుకున్నాడు. మోసపోయిన బాధితులు పోలీసు స్టేషన్‌కు వచ్చి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి ఎవరెవరు ఎంత మొత్తంలో మోసపోయిన వివరాలను పొందుపరిస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తామని, షాపు యజమానిని పట్టుకుని బాధితులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో నష్టపోయిన బాధితులు పోలీసు స్టేషన్‌కు తరలి వెళ్ళారు. ఈ మేరకు సీఐ రమేష్ బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.